ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 28-06-2026 పేజీలు : 16

రేవల్లి శివారులో సెంట్రింగ్ కార్మికుడి

# అతి కిరాతక హత్య

**- పండుగ రాత్రి నెత్తుటి దారుణం..**
**రోడ్డుపైనే నరికి చంపేశారు"**



11 పేజీలో...

# రోడ్లపై అక్రమాలకు చెక్..

**దుండిగల్‌లో భారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్**
**-మల్లంపేట్--బాచుపల్లి మార్గంలో 24 ఆక్రమణల తొలగింపు**
**-1.5 కి.మీ మేర 32 అక్రమ నిర్మాణాల గుర్తింపు**
**-ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన ఫుడ్ స్టాల్స్‌పై అధికారుల ఉక్కుపాదం**
**-మిగిలిన ఆక్రమణలపై త్వరలో చర్యలు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యల హెచ్చరిక**



దుండిగల్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో దుండిగల్ సర్కిల్ అధికారులు శనివారం భారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ చేపట్టారు. మల్లంపేట ఓఆర్ఆర్ (ఎగ్జిట్––4ఏ) నుంచి బాచుపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్, తాత్కాలిక షెడ్లు, ఇతర ఆక్రమణలను తొలగిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అధికారుల తనిఖీల్లో మల్లంపేట్––బాచుపల్లి రహదారి వెంబడి సుమారు 1.5 కిలోమీటర్ల మేర 32 అక్రమ ఆక్రమణలు గుర్తించారు. వీటిలో 24 ఆక్రమణలను ఇప్పటికే తొలగించగా, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తిస్థాయిలో తొలగిస్తామని వెల్లడించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏసీబీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, టౌన్ ప్లానింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రహదారులను ఆక్రమించి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయని, పాదచారుల భద్రతకు కూడా ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే రహదారి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిస్తూ, రహదారులను ఆక్రమించకుండా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, సాఫీ రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా ఈ తరహా ప్రత్యేక డ్రైవ్‌లు దుండిగల్ సర్కిల్ పరిధిలో నిరంతరం కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

## రేపు నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మధ్యాహ్నం 3.35 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ చావీజ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హామీ) రోడ్లకు శంకుస్థాపన చేసి పైలాన్ ను ఆవిష్కరించనున్న సీఎం.

సాయంత్రం 4 గంటలకు నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోనున్న ముఖ్యమంత్రి రూ.83 కోట్లతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్-1 కు శంకుస్థాపన చేయనున్న సీఎం

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరుకానున్న సీఎం

# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

**- ముగ్గురి నిందితుల అరెస్ట్**
**- నకిలీ విత్తనాల స్వాధీనం**

మందమర్రి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : రైతులను మోసం చేస్తూ లాభాలు గడించడమే ధ్యేయంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మందమర్రి ఎస్సై నరేష్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వాహన తనిఖీల్లో బాగంగా అనుమానాస్పదంగా రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని విచారిస్తున్న క్రమంలో రైతులకు సరఫరా చేసేందుకు సిద్ధంగా వంద కిలోల ఉన్న నకిలీ విత్తనాలు లభించాయి. అరెస్ట్ అయిన వారిలో మాకినేని రాఘవేంద్ర,కట్ట నరేష్,పుట్టంగంటి పవన్ ఉన్నట్టు చెప్పారు. నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు.



## చౌటకూర్‌లో రోడ్ల అభివృద్ధికి రూ.16 కోట్లు

**ప్రత్యేక నిధులతో ఐదు గ్రామాల రూపురేఖలు మారనున్నాయి**

17 పేజీలో...

# ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇస్తాం..

**సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ వచ్చింది**
**12 ఏళ్లలో ఉద్యమకారులు గుర్తింపుకు నోచుకోలేదు**
**- కళాకారుల త్యాగం వెలకట్టలేనిది**
**-తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం..**

11 పేజీలో...



# మల్లారంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

మల్లార్, జూన్ 27 విజన్ ఆంధ్ర:: మండల పరిధిలోని మల్లారం గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రత్యేక సర్వే పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీలో జీపీఓ స్వర్ణలత, జీపీఓ నరేష్‌లు సంయుక్తంగా పాల్గొని క్షేత్రస్థాయిలో సర్వే రికార్డులను, నివేదికలను నిశితంగా పరిశీలించారు. సర్ ప్రక్రియకు సంబంధించిన అన్ని సర్వే పనులను అత్యంత పారదర్శకంగా, నిబంధనల ప్రకారం గడువులోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# బాలికల సంరక్షణపై నిబద్ధత ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలి: వార్డెన్ విజయలక్ష్మి

చేవెళ్ల, జూన్ 27 (విజన్ ఆంధ్ర): బాలికల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హత, అనుభవం కలిగిన మహిళలు చౌకీదార్ (వాచ్‌మన్) పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం సిటిడబ్ల్యూ వార్డెన్ విజయలక్ష్మి సూచించారు. చేవెళ్ల మండల మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న చౌకీదార్ (వాచ్‌మన్) పోస్టు భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే మహిళను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత, అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాలతో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వసతి గృహ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బాలికల సంరక్షణపై నిబద్ధతతో పనిచేసే మహిళలకు ఇది మంచి అవకాశమని విజయలక్ష్మి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు గడువులోపు దరఖాస్తు చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు.

రేవల్లి జూన్ 27 ( విజన్ ఆంధ్ర ) : రేవల్లి మండల కేశంపేట పాతతండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకల బస్ యాత్రకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు .

దివంగత నేత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు లకు ప్రవేశ పెట్టిన రిజర్వేషన్ లు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగాఎమ్మెల్యే మేఘా రెడ్డి గారి ఆదేశాల మేరకు
బ్లాజజ ఆధ్వర్యంలో చేపట్టిన బస్ యాత్రవనపర్తి నియోజకవర్గనికి చేరుకున్న సందర్భంగా రేవల్లి మండలం నుండి కేశంపేట పాత తండా నుండి భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

ఈ కార్యక్రమం లో కేశంపేట గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ గారు మరియు పాత తండా సర్పంచ్ శ్రీను నాయక్ గారు పాత తండా గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

మండ్ల అశోక్ రేవల్లి మండల సోషల్ మీడియా ఇంచార్జి.

# మరిపెడలో పల్స్ పోలియోకు సర్వం సిద్ధం ..

- వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి..
- సిబ్బందితో సన్నాహక సమావేశం ..
- మండలంలో 7,200 మంది పిల్లల గుర్తింపు..

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేడు (ఆదివారం) జరగబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి ఆవరణలో వైద్యులు,ఆరోగ్య సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యక్రమ విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. మరిపెడ మున్సిపాలిటీలోని 15 వార్డులతో పాటు, మరిపెడ మండలంలోని 48 గ్రామ పంచాయతీలను కవర్ చేస్తూ పకడ్బందీ ప్రణాళికను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు.

రూట్ల విభజన :పర్యవేక్షణ కోసం ఎడ్జెర్ల రూట్,తానంచెర్ల రూట్, చిల్లంచెర్ల రూట్ అనే 3 ప్రధాన రూట్లను ఏర్పాటు చేసి సూపర్ వైజర్లను నియమించారు.

0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న 7,200మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం.

కేంద్రాల ఏర్పాటులి:

మొత్తం 34 పోలియో బూత్‌లు,1 మొబైల్ బూత్, మరియు బస్టాండ్‌లో ప్రత్యేక బూత్ ఏర్పాటు.

సమావేశంలో పాల్గొన్నవారు,

ఈ సన్నాహక సమావేశంలో డాక్టర్ పూజిత,డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, మాధవి,పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ఎంలు ,హెల్త్ అసిస్టెంట్లు,ల్యాబ్ టెక్నీషియన్లు,70 మంది ఆశా, ఆరోగ్య కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యాధికారి విజ్ఞప్తి: ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులందరూ రేపు ఉదయాన్నే దగ్గరలోని పోలియో బూత్‌కు వెళ్లి తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైద్యాధికారి డాక్టర్ రవి కోరారు. పల్స్ పోలియోకు సర్వం సిద్ధం.. వైద్యాధికారి గూగులోతు రవి నాయక్..

# బెల్లంపల్లి మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం

## చైర్మన్‌గా రత్నం సుకుమారి.. వైస్ చైర్మన్‌గా రవీందర్‌రావు



బెల్లంపల్లి, జూన్ 27 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శనివారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా రత్నం సుకుమారి, వైస్ చైర్మన్‌గా సంగర్సు రవీందర్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గ డైరెక్టర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి నూతన చైర్మన్ రత్నం సుకుమారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్ రత్నం సుకుమారి మాట్లాడుతూ మార్కెట్ కమిటీపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ నాయకులు,రత్నం ప్రదీప్, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం మార్కెట్ కమిటీ కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

# 25 ఏళ్ళగా దారి కోసం వేచిన హృదయాలకు మోక్షం

-సర్పంచ్ నిర్మలమ్మ ప్రాదబలం తో తీరిన సమస్య.

కల్వూరు, జూన్ 27(విజన్ ఆంధ్ర ) మండల పరిధిలో పేరువంచ గ్రామం లో 25 సంవత్సరాల నుండీ అప్పనాల పేట నుండి గాదె సంజీవ రెడ్డి ఇంటి ముందు కి వెళ్లే రోడ్డు మనుషులు,వాహానాలు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది పలుమార్లు గతం లో అధికారులు అక్కడ పరిస్థితి చక్కదిద్దడానికి వెళ్లినా పరిస్థితి అనుకూలించక పోవడం తో అక్కడ సమస్య మొండి బారిపోయింది.

దారి లేక ఇబ్బందుల కి పడుతున్నట్టు కనీసం బజారు లో నడిచే పరిస్థితి లేకుండా పోయింది అని, ప్రభుత్వాలు ఎన్ని మారిన మాకు ఫలితం లేకుండా పోయింది అని సర్పంచ్ కి బజారు నివాసులు తెలియచేయ్యగా ఆ బజారు లో సమస్యాత్మకంగా ఉన్న వారి ఇంటికి వెళ్లి వారితో సమస్య కు గల కారణాలు అడిగి తెలుసుకుని వారి సమస్యని పరిష్కరించి.

సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బజారులోని ఇరువైపులా నివాసుల ఒప్పందం తో శాంతియుతంగా రోడ్డుపై ముళ్లపొదలు,చెట్లును వెంటనే జేసీబీ సహాయంతో తొలిగించడం జరిగింది. ఇన్ని సంవత్సరాల కలని నెరవేర్చినందుకు పాలకవర్గానికి బజారులోని ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పరిమి భరత్, పాశం శ్రీను,బైరెడ్డి శేఖర్ రెడ్డి, వార్డ్ నెంబర్ ఐదుగు వెంకటేశ్వర్రావు,వార్డ్ నెంబర్ కొనకళ్ల తిరుపతి రావు, జోనబోయిన గోపాల్ రావు,

కొండపల్లి వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయానికి ఫ్యాన్ల విరాళం



చేవెళ్ల, జూన్ 27 (విజన్ ఆంధ్ర): భక్తులకు సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల వెంకటేశ్వరస్వామి దేవాలయ పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మల్కాపూర్ గ్రామానికి చెందిన జైపాల్, పార్వతి టెక్స్టైల్స్ వారు ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దాతల సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలు మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుముందు కూడా భాగస్వాములమవుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, మద్దెల మల్లయ్య, గజ్జల నర్సింలు, మల్లేష్, మోహన్ రెడ్డి బాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాల్వంచ ప్రతినిధి జూన్ 27(విజన్ ఆంధ్ర) : జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ జిల్లా వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో పల్స్ పోలియో, కార్యక్రమం పై కీలక సూచనలు చేశారు. జూన్ 28 నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలో 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 98 818 మంది 0-5 సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుంది. మొత్తం925 బూత్ లు ,38 ట్రాన్సిట్ పాయింట్లు , 1001టీములు ఏర్పాటు చేయడం జరిగింది . పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయడం, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డా. తుకారాం రాథోడ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా పల్స్ పోలియో బ్యానర్ను కూడా ఆవిష్కరించడం జరిగినది

ఈ కార్యక్రమంలో డి ర్. రాకేష్ ప్రోగ్రాం అధికారి, డి .ర్.ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, సిహెచ్ఓ నాగభూషణం హెచ్ ఇ వో రాంప్రసాద్, రామారావు, హరికృష్ణ , ప్రియా నర్సింగ్ ఆఫీసర్, పాల్గొన్నారు

## పదవీ విరమణ సందర్భంగా పాఠశాలకు రూ. లక్ష విరాళం అందించిన ఉపాధ్యాయురాలు

**- ఎరజ్పల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉదయలక్ష్మి ఔదార్యం**

**- గ్రామస్తుల ఘన సన్మానం**



బోధన్ రూరల్, జూన్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని ఎరజ్పల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. బోధన్ మండలంలోని ఎరజ్పల్లి ప్రభుత్వ పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా ఉ పాధ్యాయురాలిగా సేవలందించిన ఉదయలక్ష్మి (ఒమాన్‌రావు సతీమణి) శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తన వంతు బాధ్యతగా రూ.1 లక్షలను విరాళంగా అందజేశారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి వీడ్కోలుబ పలికారు. ఉపాధ్యాయురాలిగా విద్యాబోధనతో పాటు, పదవీ విరమణ రోజునే పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆమె శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. “గురుభ్యో నమః” అంటూ భావోద్వేగ వాతావరణంలో ఆమెకు ఘన వీడ్కోలు పలికారు.

## శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి

అలంపూర్ జూన్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో) దేశంలో ఐదవ శక్తిపీఠం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాలను గద్వాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కళ్యాణ చక్రవర్తి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఉభయ దేవాలయాలలో అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించి స్వామి వారి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అమరగిరి గ్రామంపై ప్రభుత్వ నిర్లక్ష్యతను మానుకోవాలి !

**- గ్రామ అభివృద్ధితో పాటు గ్రామానికి వెంటనే రోడ్డు వేయాలి**

**- ఆర్డీవో కార్యాలయం ముందు, ఎన్టీఆర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ నాయకుల ఆందోళన!!**

కొల్లాపూర్ జూన్ 27 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని సిపిఐ పార్టీ నాయకులు ఫయాజ్ అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా పెట్టి స్థానిక ఆర్డీఓకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు ఫయాజ్ మాట్లాడుతూ, 2025 ఫిబ్రవరి 8న పంచాయతీరాజు ఎం ఆర్ ఆర్ నిధుల నుండి కొల్లాపూర్ పట్టణం నుంచి అమరగిరి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు మంజూరు చేసినట్లు, శిలాఫలకాన్ని శంకుస్థాపన కూడా జరిగిందని ఆయన గుర్తు చేశారు.అయితే 17 నెలలు గడిచేసిన కూడా నేటి వరకు రోడ్డు పనులు ప్రారంభకాక నిష్క్రియ పరిస్థితి కొనసాగుతూ, ఉన్న రోడ్లు దెబ్బతిని వాహన ప్రమాదాలు, విద్యార్థుల రవాణా సమస్యలు తీవ్రంగా ఉన్నాయి అని ఆరోపించారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు అడవీ ప్రాంతంగా ఉండటంతో అనారోగ్యాలతో రోగ తక్షణ చికిత్సకు రాకపోగా ,పాములతో, ఇతర ప్రమాదాల కారణంగా ప్రజలు మరణిస్తున్నారని, వెంటనే అమరగిరి గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.ఫారెస్ట్ అధికారుల అనుమతుల పేరాతో పనులు ఆలస్యం చేసే తీరు మానుకోవాలని, గడచిన నిధులను వృథా చేయకుండా రవాణా సౌకర్యం కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు.తక్షణ చర్య లేకపోతే పెద్ద స్థాయిలో పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగోటం ఇంద్రా, మండల కార్యదర్శి ఎం.డి. యూసుఫ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, గ్రామ పెద్ద నారాయణ శివ కృష్ణ, ఇతర పార్టీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొని ఆందోళనలు ఉధృతం చేయడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వచ్చి పార్టీ నాయకులతో మాట్లాడి ఆందోళన విరమింప చేయించారు. కార్యక్రమంలో సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## -ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన ర్యాలీ

పాపన్నపేట,జూన్ 27, విజన్ ఆంధ్ర: యువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ) రాజు మరియు స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ఇప్ప రాజేందర్ ప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సామాజిక స్పృహ పెంపొందించుకోవడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర ప్రశంసనీయమన్నారు.

ర్యాలీలో మిన్నంటిన నినాదాలు:

ఈ ర్యాలీలో వందలాది మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో “డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు”, “సే నో టు డ్రగ్స్ - సే ఎస్ టు లైఫ్”, “మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం - సమాజాన్ని రక్షిద్దాం” అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు మిన్నంటాయి. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ తయారు చేసిన ప్లకార్డులు డ్రామాలు ప్రజలను ఎంతగానో ఆలోచింపజేశాయి. డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ: ర్యాలీ అనంతరం స్థానిక క్రిస్టల్ గార్డెన్ విద్యార్థులందరితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తోటివారిని కూడా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్ ఏ ఎస్ ఓ సి వెంకటేశ్వర్లు, జిల్లా స్కౌట్ సెక్రటరీ ఇప్ప రాజేందర్ మెదక్ టౌన్ సిఐ మహేష్ ఎస్సై ధారబోయిన విటల్ ఎస్సై రేణుక వివిధ పాఠశాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తాను

బోథ్, జూన్ 27. (విజన్ ఆంధ్ర) : పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కరత్వడా సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర రావు అన్నారు. బోథ్ మండలం లోని కరత్వాడ గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు అధ్యక్షతన శనివారం బాలల గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సమ్రిన్ సుల్తానా, ఉపసర్పంచ్ ద్యాగాల గంగరాణి, ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, వార్డు సభ్యులు దేశం భీమాలింగు, భీంరావ్ ఫీల్డ్ అసిస్టెంట్ మండడి రాము తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించిన ఎస్ఐ ఉదయ్ కిరణ్



జన్నారం, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలకేంద్రంలో అడెపు లక్ష్మీ నారాయణ కుమా రుడు అడెపు సాయికిరణ్ ఆధ్వర్యంలో నూతనం గా ఏర్పాటు చేస్తున్న శ్రీ సాయి కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శనివారంరోజున జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మా ట్లాడుతూ ఇప్పుడున్న కాలంలో కంప్యూటర్ పరి జ్ఞానం ఎంతో అవసరమని మండల పరిసర విద్యా ర్థిని విద్యార్థులు శిక్షణ పొంది నైపుణ్యత సాధించా లని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో పొ నకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, బీసీ నాయకులు కోడూరి చంద్ర య్య, కడార్ల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు ము జఫర్ అలీ ఖాన్, బిజెపి మండల అధ్యక్షుడు మ ధుసూదన్ రావు, బీఆర్ఎస్ నాయకులు సిటీమల్ల భరత్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, రాజు, ప్రెస్ క్లబ్ అ ధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాజుల లింగన్న, జాడి వెంకట్, కందుల రమేష్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు చెట్పల్లి కృష్ణ , బాలిన మధు, తాళ్లపల్లి రాజేశ్వర్, కొండకూరు ప్రభుదాస్, బొట్ల సంజీవ్, తోకల విశేష, జక్కుల సురేష్, లసెట్టి సత్యనారా యణ, ఎస్ గోపాల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## (ఎస్ఐఆర్- సర్) సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే



కారేపల్లి జూన్ 27 (విజన్ ఆంధ్ర) అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా నష్టపోకుండా జాగ్రత్తగా సర్వేలు నిర్వహించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బిఎల్ఓలకు సూచించారు.శనివారం భాగ్యనగర్ తండా పర్యటనలో ఉన్న రాందాస్ నాయక్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. బిఎల్ఓలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా నింపి మరల దరఖాస్తులను ఇంటికి వచ్చినప్పుడు బిఎల్ఓలకు అందజేయాలని అన్నారు.సవరణలు చేర్పులు,మార్పులు ఉన్నా సరే ఇచ్చిన ఫారంలో సరిదిద్దుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియలో కార్యదర్శులు,బిఎల్ఏలు అత్యంత జాగ్రత్తగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును కోల్పోకుండా ఈ సర్వేకి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ నాయకులు భీముడు,భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్,కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ )సూర్య తండా సర్పంచ్ బానోత్ రాందాస్,భగవాన్ దాస్,సుధాకర్,నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ



మల్హార్, జూన్ 27 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఆర్ఎంపీ గ్రామీణ వైద్యులు దేవి భూమయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు లకావత్ సవేందర్, వార్డు మెంబర్లు లకావత్ లక్ష్మీ-తిరుపతి, మందారపు రవళి-ప్రశాంత్, పంతకాని శశి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సవేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్స్ లభిస్తున్నాయని తెలిపారు. గ్రామస్తులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు రక్షణ

**- కుందనపల్లి కిన్నెర కృష్ణ**

గజ్వేల్ నియోజకవర్గం, 27 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) ::నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలే రక్షణ అని కుందనపల్లి కిన్నెర కృష్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొట్యాల గ్రామ వార్డు సభ్యులు కుందనపల్లి కిన్నెర కృష్ణ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం 2026 జూన్ 28 (ఆదివారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు."నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలే రక్షణ" అని వారు పేర్కొంటూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు.

# మర్కుక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇసకంటి బాబు నియామకం

**- నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

గజ్వేల్, 27 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఇసకంటి బాబు నియామకమయ్యారు. శనివారం గజ్వేల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దళిత, అణగారిన వర్గాల సంక్షేమానికి క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త నిరంతరం శ్రమించాలి. పార్టీ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రభుత్వ ప్రజారంజక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఎస్సీ సెల్ కీలక పాత్ర పోషించాలన్నారు. తన నియామకంపై మర్కుక్ మండల ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడు ఇసకంటి బాబు స్పందిస్తూ... తనపై నమ్మకంతో ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి, డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డికి మరియు పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి



తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మర్కుక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వసతులు పెంచాలి: సీపీఎం డిమాండ్

బోధన్, జూన్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోధన్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వైద్య సౌకర్యాలను విస్తరించి, అవసరమైన వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం సీపీఎం నాయకులు జిల్లా ఆస్పత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడటంతో పాటు వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్‌బాబు మాట్లాడుతూ, బోధన్ ఏరియా ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ అందుకు తగిన స్థాయిలో వైద్య సిబ్బంది, సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. దీంతో మెరుగైన చికిత్స అవసరమైన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులు లేదా జిల్లా కేంద్రానికి తరలిస్తున్న పరిస్థితి నెలకొందని అన్నారు.

ముఖ్యంగా గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్ వైద్యులు, స్కానింగ్ టెక్నీషియన్లు లేకపోవడం వల్ల గర్భిణీలు, బాలింతలు, ఇతర రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అవసరమైన మందులు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి భారీగా అప్పుల



బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఉన్న పి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఆస్పత్రిలో సౌకర్యాల పెంపు, వైద్య సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి సారించాలని రమేష్‌బాబు కోరారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులు, టెక్నీషియన్లు, అవసరమైన మందులు, ఇతర వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు వేషాల గంగాధర్, జంగం గంగాధర్, నాయకులు రాములు, నాగలక్ష్మి, అర్జున్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఆర్డీఓకు తెలంగాణ విద్యార్థి పరిషత్ వినతి

బోధన్, జూన్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు వెంటనే అందించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీవీపీ) నాయకులు శనివారం బోధన్ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీవీపీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ, బోధన్ డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్‌లు అందలేదని ఆరోపించారు. అలాగే బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలు కూడా అందలేదని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ అవసరమైన విద్యా సామగ్రి, మౌలిక వసతులు అందుబాటులో లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను తక్షణమే



కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందించకపోతే విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీవీపీ డివిజన్ కార్యదర్శి నిఖిల్, పట్టణ కార్యదర్శి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో రైట్: బోధన్ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పిస్తున్న తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీవీపీ) నాయకులు.



# మెడ్చల్ డివిజన్ పోలీసులకు మెగా వైద్య శిబిరం

**-కిమ్స్ ఆసుపత్రి నిపుణులచే సమగ్ర ఆరోగ్య పరీక్షలు.. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన**

**-ఏసీపీ చి. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో విజయవంతమైన వైద్య శిబిరం**

**-బీపీ, షుగర్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్‌తో పాటు ప్రత్యేక వైద్య పరీక్షలు**

**-గుండె, కిడ్నీ, ఈఎన్‌టీ సంబంధిత నిపుణుల సేవలు**

**- పెద్ద ఎత్తున పాల్గొన్న మెడ్చల్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది**

పేట్ బషీరాబాద్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం మెడ్చల్ డివిజన్ పోలీసు సిబ్బందికి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడ్చల్ ఏసీపీ చి. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కొంపల్లిలోని కిమ్స్ ఆసుపత్రి నిపుణులైన వైద్యుల బృందం పోలీసు సిబ్బందికి సమగ్ర వైద్య సేవలు అందించింది. డాక్టర్ నవ వికాష్, డాక్టర్ రామచంద్ర ప్రసాద్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ అమీష్ జే. వాణి (నెఫ్రాలజిస్ట్), డాక్టర్ సాంబశివరావు (కార్డియాలజిస్ట్), డాక్టర్ ఆశిష్ దోరా (ఈఎన్‌టీ నిపుణుడు) ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (రాండమ్ బ్లడ్ షుగర్), బరువు, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలతో పాటు ఈఎన్‌టీ, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు, చికిత్సకు సంబంధించిన సలహాలు ఇచ్చారు. వైద్యులు పోలీసు సిబ్బందికి సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవడం, తగినంత నిద్రపోవడం, శరీరానికి అవసరమైన మేర నీరు తాగడం, నిర్దిష్ట వ్యవధుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజల భద్రత కోసం శ్రమించే పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతమైన సేవలు అందించగలరని పేర్కొంటూ, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, పోలీసు అధికారులు, సిబ్బంది కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందానికి, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 27, (విజన్ ఆంధ్ర) : చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామి వారి వార కళ్యాణం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాదు వాస్తవ్యులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి ధనలక్ష్మి దంపతుల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో దేవస్థాన ఈవో లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె వసంత, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్**



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 27, (విజన్ ఆంధ్ర) : గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పల్లగుట్ట క్రాస్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ప్రిన్సిపల్ కు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నీల సోమన్న, గాండ్ల రాజు, బాస్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును ఆహ్వానించిన పాములపర్తి గ్రామస్థులు



గజ్వేల్ నియోజకవర్గం, 27 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో జూలై 1వ తేదీ నుండి అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గ్రామస్థులు ఆహ్వానించారు. శనివారం రోజున హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో పాములపర్తి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రతిష్ఠాత్మక ఉత్సవాల వివరాలను ఆయనకు వివరించి, తప్పకుండా ఉత్సవాలకు రావాలని కోరారు. గ్రామస్థుల ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన హరీష్ రావు, మహోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరి పంతులు, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ సర్పంచ్ భవాని బాలకృష్ణ, వార్డు సభ్యులు శ్రీను, మహేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సుఫారి గ్యాంగ్ అరెస్ట్

**- నిర్లక్ష్య తీరుపై ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ ఆగ్రహంసుఫారి గ్యాంగ్ అరెస్ట్**

**హత్య ప్రయత్నంలో ఐదుగురు నిందితుల పాత్ర**

**అనతి కాలంలోనే నిందితులను ఆధీనంలోకి తీసుకున్న కాటారం పోలీసులు**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారుల వైఫల్యమని విమర్శ**



కాటారం డివిజన్ ప్రతినిధి, జూన్ 27 (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ఇటీవల జరిగిన ఓ హత్య ప్రయత్నం కేసులో ప్రధాన పాత్రధారులైన సుఫారి గ్యాంగును కాటారం పోలీసులు అరెస్టు చేశారు. ఐదుగురు నిందితులను ఆధీనంలోకి తీసుకొని కోర్టు ఎదుట హాజరు పరచగా, రిమాండ్ కు తరలించారని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈఊరి నాగార్జున రావు, ఎస్సై సిహెచ్ శ్రీనివాస్, రెండవ ఎస్ ఐ జె మహేష్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వారు వెల్లడించిన వివరాల ప్రకారంగా.. ఈ నెల 22న కాటారం మండలంలోని ఓడిపిలవంచ గ్రామానికి చెందిన చిగురు గణేష్ అనే వ్యక్తిపై ధన్వాడ గుమ్మల్లపల్లి గ్రామం మధ్య కత్తిపోట్లతో హత్య ప్రయత్నానికి పాల్పడిన సంఘటన వివరాలను వెల్లడించారు. గణేష్ తన భార్యను గత ఏడాది కొట్టి చంపాడనే కారణంతో గణేష్ ను మట్టుబెట్టాలని ఆయన అత్త చింత రాజేశ్వరి సుఫారి గ్యాంగ్ ద్వారా గణేష్ ను హతమార్చాలని పన్నాగం పన్నినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కరీంనగర్ చింతకుంటలో నివాసముంటున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గూడపల్లి గ్రామానికి చెందిన ధర్మసోద్ రవీందర్ నాయక్ (40), ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం తిరుమలపూర్ కు చెందిన కారు డ్రైవర్ తడిగొండ దామోదర్ (38), కరీంనగర్ పట్టణం కార్ఖానా గడ్డ కు చెందిన చికెన్ సెంటర్ నిర్వాహకులు కొలపాక నాగార్జున (37), కరీంనగర్ పట్టణం బొమ్మకల్ ఆటో డ్రైవర్ పొలు ప్రశాంత్ (28) లతో కలిసి సిఫారి గ్యాంగ్ కు ప్రయత్నించగా చాకచక్యంగా పట్టుకున్నామని పోలీసులు వెల్లడించారు. గణేష్ సంతానమైన ఇద్దరు మనుమలను సైతం వదిలిపెట్టి ఉండగా, తానే సాదుతున్నట్లు నిందితురాలు చింత రాజేశ్వరి పోలీసుల ఎదుట వెల్లడించినట్లు పేర్కొన్నారు. ధర్మసోద్ రవీందర్ నాయక్ తో సుఫారి ఒప్పందాన్ని పది లక్షలకు కుదుర్చుకొని గణేష్ ను హత్య చేయించేందుకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. కాగా ఈనెల 22న గణేష్ పై హత్య ప్రయత్నం జరగా కత్తిపోట్లతో తప్పించుకున్న గణేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టినట్టు తెలిపారు. సుఫారి గ్యాంగ్ కుదుర్చుకున్న ఒప్పందం మేరకు డబ్బులు తీసుకునేందుకు చింత రాజేశ్వరి వద్దకు రాగా తమకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు సుఫారి గ్యాంగ్ ను ఈనెల 26న పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసు విచారణ అనంతరం మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, నిందితులను రిమాండ్ కు తరలించారని పోలీసులు పేర్కొన్నారు. నాలుగు రోజుల వ్యవధిలోనే సుఫారి గ్యాంగును పట్టుకున్న పోలీసు బృందాన్ని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అభినందించారు.

## మర్పల్లిలో నాలుగు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం



మర్పల్లి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : మర్పల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాలుగు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. మర్పల్లి విలేజ్‌లో ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రహదారి మధ్యలో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను మార్చిడి చేసే పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కారణంగా మర్పల్లి, మర్పల్లి తండా, కోటమర్పల్లి, బుచ్చనపల్లి, దమస్తాపూర్, దమస్తాపూర్ తండా, గుర్రంగట్టు తండా, జాజిగూడబడి తండా గ్రామాలకు ఈ నెల 27వ తేదీ నుంచి జూలై 1వ తేదీ వరకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మిషన్ భగీరథ డీఈ బి. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. పనులు పూర్తయిన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.

## భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

**-ఆలయ అధికారులను అభినందించిన పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి**



కుత్బుల్లాపూర్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్యోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన ఆలయ ఈఓ నరేందర్ రెడ్డితో పాటు మాజీ ఆలయ చైర్‌పర్సన్ బాకారం బుచ్చయ్యను ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారి దివ్య కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం పూర్వ జన్మ సుకృత ఫలమని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్, ప్రభాకర్, ఆలయ ప్రధాన అర్చకుడు వెంకట్‌తో పాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

## కొయ్యూరులో ఎస్ఐఆర్ సర్వే ప్రారంభం

మల్హర్, జూన్ 27 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఓటర్ లిస్టు ముసాయిదా జాబితా ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమం శనివారం అధికారికంగా ప్రారంభమైంది. కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, ఎన్నికల సిబ్బంది సమక్షంలో ఈ ప్రక్రియను చేపట్టారు. ఈ సర్వే కార్యక్రమంలో బీఎల్ఓ ఎడ్ల సరిత, బీఎల్ఏ వేల్పుల మహేందర్, వెన్నపురెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులను సవరించేలా ఈ సర్వే కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**-బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా కార్యక్రమం**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**-మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు**

**-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, కాంగ్రెస్ నాయకులు**



బాచుపల్లి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో ఉన్న నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు ప్రభుత్వంపై మరింత విశ్వాసం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధే సమాజాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని, వారి ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని హన్మంత్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ ఫలాలను సమర్థవంతంగా అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, డ్వాక్రా గ్రామ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి, యశోద, ఆర్.పీ. కరుణ, ఆర్.పీ. జ్యోతి, ఏరోళ్ల విష్ణు, సీతారామ్ రెడ్డి, ఎం. అశోక్, పి. సాయి రాజ్, విజయ్, షకీల్‌తో పాటు కాలనీ మహిళలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి”

**మాజీ అధ్యక్షుడు పల్లె రాజు**



మందమర్రి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు సూచించారు. పేరు,సవరణలు,ఇతర వివరాల నవీకరణ కోసం చేపడుతున్న 'సర్' అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డు బూత్ నెంబర్ 58,74 లలో బీఎల్ఏ లతో కలిసి సర్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని,ఎన్నికల ప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలలో వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ ,బీఎల్(వో) ఏలు మంగ,గంగా, రాజన్న,జిబ్బు, నాగరాజ్, ఇబ్రహీం, రవీందర్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన SIR కార్యక్రమాన్ని పరిశీలించిన మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్**

**-గాజులరామారం సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పరిశీలన**

**-18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు భాగస్వామి కావాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్‌లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్ (సర్) ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేస్తున్న బీఎల్‌వోల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సర్వే ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే అవకాశం లభిస్తుందని తెలిపారు. బీఎల్‌వోలు అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరు పూర్తి వివరాలతో నింపి సమర్పించాలని సూచించారు. రెండు ప్రాంతాల్లో ఓటు నమోదైన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడంతో పాటు, నకిలీ ఓట్లను పూర్తిగా గుర్తించి జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. అలాగే, ఇటీవల 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాకీర్, బలరాం, సీహెచ్ బుచ్చిరెడ్డి, పద్మ, సలీం, రజాక్, దుర్గేష్, కల్పన, నరసింహ, ఆబేద్, లక్ష్మి, సుజాత, లావణ్య, బీఎల్‌వోలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణచాందలో హెలెన్ కెల్లార్ జన్మదిన వేడుకలు

నిర్మల్. జూన్ 27. (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో హెలెన్ కెల్లార్ జన్మదినం సందర్భంగా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మణచంద గ్రామ సర్పంచ్ ఒస కవిత రాజు గారు, మరియు వరల్డ్ విషన్ NGO మేనేజర్ బ్రహ్మయ్య గారు హాజరై మాట్లాడుతూ హెలెన్ కెల్లార్ లాగ అందరికి ప్రోత్సాహకాలు, ప్రేమ, విద్య అందిస్తే వారు కూడా అద్భుత విజయాలు సాదిస్తారని తెలియజేసారు, ఎపియం నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రతి దివ్యాంగ్యులందరికి సహకరిస్తూ, సమానత్వం కలిగిన సమాజానికై కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమానికి సమైఖ్య కార్యదర్శి స్వప్న, దివ్యాంగుల అధ్యక్షులు గంగన్న, జమాల్, సెంటర్ సిబ్బంది, మరియు సీసీలు, ఐఓఏలు, అకౌంటెంట్, ఆపరేటర్, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మర్పల్లి ఆదర్శ కళాశాల లో గెస్ట్ టీచర్ల భర్తీ

### - ఎంఏ ఇంగ్లీష్, బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగావకాశం



మర్పల్లి, జూన్ 27 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టు బోధన కోసం అనుభవం కలిగిన అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ గా విధులు నిర్వహించేందుకు ఎం.ఏ. ఇంగ్లీష్, బి.ఎడ్. అర్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. బోధనలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 6304927998 నంబర్‌కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## శాంతి, త్యాగాలకు ప్రతీక మొహర్రం సర్పంచ్ గడ్డం క్రాంతి

### కొయ్యూరులో పీర్ల దేవుళ్ళను దర్శించుకుని ప్రత్యేక పూజలు

మల్హర్,జూన్ 27 విజన్ ఆంధ్ర : మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని కొయ్యూరు గ్రామంలో కొలువై ఉన్న పీర్ల దేవుళ్లను మల్హర్ రావు మండలంఇ చిన్న తూండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయన, దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రాంతి తానే స్వయంగా తన స్వహస్తాలతో తయారు చేసిన గజమాలను దేవుళ్లకు కానుకగా సమర్పించి భక్తిని చాటుకున్నారు.అనంతరం సర్పంచ్ క్రాంతి మాట్లాడుతూ.. శాంతి, ప్రేమ, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం పండుగ విశిష్టతను కొనియాడారు. ఇక్కడి పీర్ల దేవుళ్లు ఎంతో మహిమగలవని, కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమని అన్నారు. కాగా, దేవుళ్లను దర్శించుకున్న సర్పంచ్ క్రాంతిని పీర్ల దేవుళ్ల ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

కుల్కచర్ల, జూన్, 27(విజన్ ఆంధ్ర): పోలియో వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల్కచర్ల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. నేడు పోలియో ఆదివారం కార్యక్రమం ఉన్నందున మండల కేంద్రమైన కుల్కచర్లలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... పుట్టినప్పటి నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. రెండు పోలియో చుక్కలు నిండు చిన్నారుల ప్రాణాలను కాపాడతాయన్నారు. పోలియో చుక్కలు వేయడానికి మండల వ్యాప్తంగా 38 పోలియో బూత్ లలో 160 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ మాధురి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్‌లో "ఛత్రోన్ కి గూంజ్" ర్యాలీ

### – కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ ధ్వజం




గజ్వేల్, 27 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రారంభించిన "ఛత్రోన్ కి గూంజ్" ఉద్యమానికి మద్దతుగా శనివారం భారీ విద్యార్థి ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తూంకుంట ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యాలు లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు రేయింబవళ్లు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ఇలాంటి లీకేజీల కారణంగా వారి శ్రమ, ఆశలు బూడిదలో పోసిన పన్నీరవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు తప్పుడు హామీలు ఇచ్చిన మోదీ ప్రభుత్వం, ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు ప్రమాదకరంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వానికి ఉద్యోగాల భర్తీపై ఎటువంటి స్పష్టమైన విధానం లేదని ఆరోపించారు. యువత గొంతుకే దేశ భవిష్యత్తు. దేశంలోని విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రారంభమైన 'ఛత్రోన్ కి గూంజ్' ఉద్యమం దేశవ్యాప్తంగా విజయవంతం కావాలి. యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదన్నారు. ఈ నిరసన ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు వంటేరు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మోహన్, మల్లేశం గౌడ్, నక్క రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సమీర్, గుంటుకు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలి

-ఎస్ఐఆర్ ప్రక్రియపై సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ వ్యాఖ్యలు
-షాపూర్‌నగర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ
-ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులు దెబ్బతింటున్నాయని ఆరోపణ
-కార్మికులు, బడుగు బలహీన వర్గాలే ఎక్కువగా నష్టపోతారని ఆందోళన
-ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపు



కుత్బుల్లాపూర్, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం షాపూర్‌నగర్‌లో నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో ప్రజల ఓటు హక్కులను దెబ్బతీసే చర్యలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని అన్నారు. అక్రమ చొరబాటుదారులు, మరణించిన వారి పేర్లను తొలగిస్తామనే పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రక్రియ వాస్తవానికి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ముస్లింలు, క్రైస్తవులు, దళితులు, బహుజన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించినప్పటికీ, ఇప్పటికే ఓటర్లుగా నమోదైన వారినే అనుమానాస్పదంగా పరిగణించడం, పేర్లలో చిన్నపాటి తప్పులను సాకుగా చూపించడం వంటి చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. దీనివల్ల ప్రధానంగా కార్మికులు, రోజువారీ కూలీలు, పేద ప్రజలే ఎక్కువగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ ఫారాలు అందజేసే సమయంలో ప్రజలు పనులు మానుకుని వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ఫారాలు సకాలంలో నింపలేకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్తులో ఓటు లేకపోవడాన్ని కారణంగా చూపుతూ సంక్షేమ పథకాల విషయంలోనూ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆరోపించారు. సంపన్నులు ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోగలిగినా, నిరుపేదలు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, అందువల్ల ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో తగిన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కే. స్వామి, ఏఐటీయూసీ కార్యదర్శి బి. శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్‌రావు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం నాయకులు వంశీ, కీర్తి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీలో విద్యుత్ భద్రత అవగాహన!!

## పాఠశాల విద్యార్థులకు సేఫ్టీ సూచనలు!

## విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా కార్యక్రమం

## తడి చేతులతో విద్యుత్ పరికరాలు తాకవద్దు

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు (జూన్ 26 నుంచి జూలై 2 వరకు) సందర్భంగా ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ ఆధ్వర్యంలో టౌన్‌షిప్ పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్రీయ విద్యాలయం, శ్రీ చైతన్య పాఠశాల, సెయింట్ క్లేర్ స్కూల్‌తో పాటు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ పరికరాలను తడి చేతులతో తాకకూడదని, దెబ్బతిన్న విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని, విద్యుత్ స్థావరాల సమీపంలో ఆటలు ఆడరాదని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ప్రదర్శనలు, అవగాహన ప్రసంగాలు, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా విద్యుత్ భద్రత అంశాలను వివరించారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారికి కూడా ఈ విషయాలను తెలియజేస్తూ "సేఫ్టీ అంబాసిడర్"గా వ్యవహరించాలని ప్రోత్సహించారు. "విద్యుత్ భద్రత అనేది యాదృచ్ఛికం కాదు... మన ఎంపిక" అనే సందేశాన్ని వక్తలు విద్యార్థులకు అందించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు విద్యుత్ భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరుల్లో కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు విశేష స్పందన చూపగా, ప్రజల్లో భద్రతా సంస్కృతిని పెంపొందించేందుకు విద్య, అవగాహన, ప్రజల భాగస్వామ్యంతో ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ నిరంతరం కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి

## ఏఈఆర్ఓలకు డీఆర్వో మల్లికార్జునుడు దిశానిర్దేశం



కడప,జూన్ 27 (విజన్ ఆంధ్ర:) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మల్లికార్జునుడు ఏఈఆర్ఓలకు సూచించారు.

శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నిర్వహణపై ఇటీవల ఎంపికచేసిన ఏఈఆర్ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో మల్లికార్జునుడితో పాటు డిప్యూటీ కలెక్టర్లు హరిప్రసాద్, రంగస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్‌మరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలీకరణ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి భారత పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు చేరకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, అవసరమైన చోట విచారణ నిర్వహించి తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగానే పరిగణించాలని, జనన తేదీ లేదా నివాస ధ్రువీకరణకు అది ఆధారం కాదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. శిక్షణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, పత్రాల పరిశీలన, మ్యాపింగ్, నోటీసుల జారీ, విచారణలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

# ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ పాఠశాల డ జూనియర్ కళాశాలను పరిశీలించిన తహసీల్దార్ కృష్ణ



కౌడిపల్లి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామంలో గల మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతులకు గురుకుల పాఠశాల, కళాశాలను స్థానిక తహసీల్దార్ జి కృష్ణ శనివారం నాడు సందర్శించి సంస్థలో సమగ్ర తనిఖీ నిర్వహించారు. పర్యటన సందర్భంగా తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, పారిశుద్ధ్య సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు మరియు పాఠశాల ఆవరణను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి, ఆహార నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా కార్యక్రమాలు మరియు ఆరోగ్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తహసీల్దార్ సూచించారు. సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించి, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు మరియు విద్యార్థుల సంక్షేమ సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా మరియు సహపాఠ్య కార్యక్రమాల గురించి
ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు తహసీల్దార్‌కు వివరించారు. ఈ తనిఖీలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది, ఉప వార్డెన్ జి. ప్రమోద్, హెల్త్ సూపర్వైజర్ బి. జయమ్మ మరియు విద్యార్థులు ఉన్నారు.

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలి -గోపాల్పేట మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు

గోపాల్పేట జూన్27 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న " సర్" కార్యక్రమం లో భాగంగా ఈ రోజు గోపాలపేట 821 పోలింగ్ బూతY BRS పార్టీ BLAµs : మొహమ్మద్ మతీన్ వార్డు BLO భారతి ఇంటింటికి వెళ్లి " ఓటర్ల నమోదు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ "చేసిన " కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికీ-నేటి ప్రభుత్వానికీ ప్రజలు తేడా గమనించాలి

**--తాండూరు ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డి.**

**--ర్యాండమైజేషన్ విధానం ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ది దారుల డ్రా.**

**--ఎలాంటి అవినీతికి తావు లేకుండా నిజమైన అర్హులకు ఇళ్లు అందించాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం.**

తాండూరు జున్ 27: (విజన్ ఆంధ్ర) తాండూరు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో తాండూరు పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ర్యాండమైజేషన్ విధానం ద్వారా నిర్వహిస్తున్న డ్రా కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తాండూరు పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మొత్తం 8,333 దరఖాస్తులు రాగా, అందులో 581 ఇళ్లు అందుబాటులో ఉన్నాయి, అర్హుల ఎంపికలో పూర్తిగా పారదర్శకత, న్యాయం ఉండాలన్న ఉద్దేశంతో ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాం అని అన్నారు.. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజా సేవ కోసం కాకుండా కొందరికి ఆదాయ మార్గాలుగా మారాయని తెలిపారు. వార్డు సభ్యుల నుంచి కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నాయకుల వరకు కోటాలు, వాటాల పేరుతో అవినీతికి అవకాశం కల్పించబడిందని, ప్రజల అవసరాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే



ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన పరిస్థితులు గతంలో కనిపించాయని అన్నారు. సంక్షేమ పథకాల లక్ష్యం ప్రజలకు మేలు చేయడం కాకుండా, వాటి ద్వారా లాభం పొందడం అనే ఆలోచనకు ప్రాధాన్యం ఇచ్చారని, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని కొందరికి కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. తాండూరు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, వాటి నిర్మాణం వేగంగా కొనసాగుతోంది , ఇళ్లు పొందిన లబ్ధిదారులు "ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మాకు ఇల్లు వచ్చింది" అని చెప్పడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకత్వం అధికారంలో ఉన్నప్పుడే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రజలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లు అందించాలన్నదే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. గతంలో జరిగినట్లుగా సంక్షేమ పథకాలు కమిషన్లకు గురికాకూడదని ప్రజలు కోరుతున్నారు. "దళిత బంధు" వంటి పథకాలను కూడా గతంలో కమిషన్లకు అమ్ముకున్నారని ప్రజల్లో అభిప్రాయం ఉందిని తెలిపారు. అందరి అభిప్రాయం ఒక్కటే –– నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతి లేకుండా ఇళ్లు అందించాలని అదే లక్ష్యంతోనే ఈ ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై పారదర్శకత, నిజాయితీ, అవినీతి రహిత పాలనతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ఒక ఆదర్శంగా నిలుస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకట చారి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు గారు, పిడి హౌసింగ్ దశరథ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, అధికారులు, సానిక కౌన్సిలర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

### -మండల వైద్యాధికారి సృజన

చారకొండ,జూన్ 27(విజన్ విద్యాధికారి ఆంధ్ర)మండలంలో ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి సృజన అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి డాక్టర్ సృజన ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని అన్నారు.పోలియో మహమ్మారిని నిర్మూలించడమే లక్షమని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ జగన్ లాల్,పీహెచ్ఎం కృపమ్మ,హెల్త్ అసిస్టెంట్ శక్రు నాయక్, ఏఎన్ఎం అలివేలు, ల్యాబ్ టెక్నీషియన్ జగదీష్,ఆశా వర్కర్లు విద్యా రాణి,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



గోపాల్పేట జూన్ 27 (విజన్ ఆంధ్ర ):గోపాల్ పేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన కొంకలి రమేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించడం చెందరు. మానవత దృక్పథంతో అతని టెన్త్ బ్యాచ్ స్నేహితులు అందరూ కలసి యాభై ఒక ఒక వేయి ఆర్థిక సహాయం అందించారు. మృతుని ఇంటికి వెళ్లి అతని భార్య, ఇద్దరు కుమారులను పరామర్శించి మనోధర్యం కల్పించారు. భవిష్యత్తులో కూడా తమ వంతుగా సహాయం చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అతని స్నేహితులు కవిత,పుష్పలత,జ్యోతి, ఆంజనేయులు, జి.చంద్రశేఖర్, వెంకటయ్య,గాజుల శేఖర్, సురేష్, నరేందర్ రెడ్డి, శ్రీశైలం, పర్శరాముడు,శ్రీనాథ్, రాజు, ఎ.చంద్రశేఖర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డా. రవిబాబు

కడప,జూన్ 27 (విజన్ ఆంధ్ర)జిల్లాలో ఆదివారం (జూన్ 28) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారి డాక్టర్ రవిబాబు పిలుపునిచ్చారు.

శనివారం తన కార్యాలయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లాలో పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు 2,37,527 మంది చిన్నారులు పోలియో చుక్కలకు అర్హులుగా గుర్తించామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర హైరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే వైద్యాధికారులు, సూపర్వైజర్లు, వ్యాక్సినేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, అవసరమైన పోలియో వ్యాక్సిన్, బ్యానర్లు, ఇతర సామగ్రిని అన్ని ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశామని వెల్లడించారు.ఆదివారం ఉదయం 7 గంటల నుంచే పోలియో చుక్కల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఇన్‌చార్జి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు వేసిన వివరాలను ఆధార్ లేదా ఏబీహెచ్ఏ (ఆభా) ఐడీ ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లల ఆధార్‌ను వెంట తీసుకురావాలని సూచించారు.ఇప్పటికే పోలియో చుక్కలు వేసిన




పిల్లలకు కూడా మళ్లీ చుక్కలు వేయించడం తప్పనిసరి అని తెలిపారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "పోలియో నుంచి శాశ్వత రక్షణకు రెండు పోలియో చుక్కలే మార్గం" అని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డీపీఎంఓ మహమ్మద్ తహర్, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ ఆరెఫుల్లా, డీఈఎంఓ భారతి, ఎస్‌వో రమేష్ రెడ్డి, సీహెచ్‌వో మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలెం వ్యవసాయ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

బిజినేపల్లి రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) 27 శనివారం : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల పాలెంలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డా. వి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏఎస్సై కృష్ణయ్య, కానిస్టేబుళ్లు నరసింహ, శివశంకర్ రెడ్డి, అంకిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.అనిత మాట్లాడుతూ...మాదకద్రవ్యాల వల్ల యువత జీవితాలు నాశనమవుతాయని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

ఏఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఎదురయ్యే శారీరక, మానసిక, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలను వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కానిస్టేబుళ్లు నరసింహ, శివశంకర్ రెడ్డి యువత సామాజిక బాధ్యత,




మత్తు పదార్థాల నివారణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి వి. శ్రీరమ్య, అధ్యాపకురాలు డా. ఎం. భానుశ్రీ, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు అభివృద్ధి కోసం అఖిలపక్షాన్ని ఏర్పాటు చెయ్యాలి

- 4000 రూపాయల కోసం అఖిలపక్షం సమావేశమా?
- అన్ని పార్టీలు నాయకులకు విజ్ఞప్తి..
- మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు.

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో వీపనగండ్ల గ్రామపంచాయతీ సెక్రటరీ, ఓ పత్రిక విలేకరికి మధ్య జరుగుతున్న పంచాయతీ. ఓ పత్రిక విలేఖరి, పంచాయతీ సెక్రెటరీ మండల కేంద్రంలో ఎయిర్టెల్ టవర్ మట్టి కొట్టడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఉపయోగించి, వచ్చిన కిరాయి 4వేల రూపాయలను పంచాయతీ సెక్రెటరీ ఫోన్ పే కు, ఎయిర్టెల్ టవర్స్ సంబంధించిన కాంట్రాక్టర్ వేయడం జరిగిందని. ఆ పంచాయతీ సెక్రెటరీని ఒక విలేకరి మీ అకౌంట్లోకి ఎలా అమౌంట్ వేసుకుంటారని అడిగారు. వాళ్ళిద్దరూ మధ్యలో జరిగిన సంభాషణలో ఏది ఎలా జరిగిందో వాళ్ళిద్దరికీ తెలుసు. పంచాయతీ సెక్రెటరీ ఆ విలేఖరిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టుకోవడం జరిగింది. ఆ విలేకరి నామీద కేసు అయిందని అతను ఒక న్యాయస్థానాన్ని ఆక్రమించడం జరిగింది. ఈ 4వేలకు అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి, పంచాయతీ సెక్రెటరీకి మేము సపోర్ట్ ఉంటున్నామని చెప్పడం అఖిలపక్షం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతుంది, వీపనగండ్ల మండల కేంద్రంలో ఇప్పటికీ ఎమ్మార్వో ఆఫీస్, ప్రభుత్వ కార్యాలయలు లేవు, ఇలాంటి దాని కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. వీపనగండ్ల కు వచ్చిన గురుకుల పాఠశాల కొత్తకోటలో ఉంది. మన ఊరికి ఇప్పటికీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ వచ్చేది ఉంది దాని కోసం పోరాటం చేయండి. మన మండల కేంద్రానికి కోర్టు ఏర్పాటు కావాలి, దానికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. వీపనగండ్ల మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలకు బిటి రోడ్లు కోసం, వీపనగండ్ల మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం, గ్రామ పంచాయతీ భవనం, ఇలా చాలా సమస్యలు ఉన్నాయి. ఇలాంటి పైన అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి, ఊరు అభివృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం, బిజెపి, ప్రజాసంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి దాంట్లో



అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తే దానికి అర్థం ఉంటదాని నా యొక్క అభిప్రాయం. వీపనగండ్ల మండల కేంద్రంలో ఒక బీసీ హాస్టల్ పరిస్థితి దుర్మార్గంగా ఉంది. వీపనగండ్లలో ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులు చదువు ఎలా ఉందని దానికోసం ప్రయత్నం చేయండి. అఖిలపక్షం అన్ని చెప్పి సపోర్ట్ చేసిన పార్టీలన్నీ విమర్శించడం లేదు, ఊరు అభివృద్ధి పార్టీలు పక్కనపెట్టి ఐక్యతకండి. దానికొక అర్థం అఖిలపక్షం అంటే. బాధతో నేను అడుగుతున్న. కాంగ్రెస్ ప్రభుత్వం జూపల్లి కృష్ణారావు సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు. వీటికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని నా యొక్క మనవి.

# అచ్చంపేటలో ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు!




అచ్చంపేట జూన్ 27 (విజన్ ఆంధ్ర): ఆచంపేట పట్టణ అధ్యక్షుడు సభాపతి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్ పి ఆర్ డి ఇండియా దివ్యాంగుల కార్యాలయంలో, దివ్యాంగుల హక్కుల నేత హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి రాజశేఖర్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ అంధులకు, బధిరులకు, మూగవారికి వారధిగా, వికలాంగుల ఉద్యమాల సారథిగా ప్రపంచ స్థాయిలో పేరొంది ఎందరెందరికో స్ఫూర్తినిచ్చారని. ఊహ బాగా అందీ అందక పూర్వమే పెద్ద జబ్బు చేసి, చూపు, వినికిడి, మాట పోగొట్టుకొని పూర్తి వికలాంగురాలై ఈమె ఈ ప్రపంచాన్ని చూసింది లేదని. ఏ శబ్దాన్ని విన్నదీ లేదని. అయినా అన్నీ అవయవాలు సలక్షణంగా ఉన్న వారందరి కంటే మహోన్నత స్థాయిలో జీవించారని. పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని తన జీవితం ద్వారా నిరూపించి ప్రపంచ పౌరులందరికీ ఆదర్శవంతమైన సార్థక సేవా విదుషీమణిగా వన్నెకెక్కారు."19 వ శతాబ్దం"లో అత్యంత శక్తిమంతులుగా ఆవిర్భవించిన వారు ఇద్దరే ఇద్దరు. ఒకరు నెపోలియన్ అయితే రెండవవారు హెలెన్ కెల్లర్ అని, ప్రసిద్ధ రచయిత మార్క్ ట్వెయిన్ కితాబునందుకున్న ఈమె వికలాంగుల కష్ట నిష్టూరాలు మీదనే కాక, మహిళల హక్కులను గూర్చి పుంఖానుపుంఖాలుగా పత్రికా రచనలు చేశారు. మహిళా హక్కుల సాధనకు స్వయంగా ఉద్యమాలు నడిపారు. "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" గ్రంథ రచనతో తన పుస్తక రచనలకు శ్రీకారం చుట్టి అనేక ప్రఖ్యాత రచనలను వెలువరించారు. వికలత్వానికి, అంధత్వానికీ మూలం పేదరికమనీ, అదిలేని సమాజ స్థాపన ద్వారా వికలాంగుల సమస్యల పరిష్కారం సాధ్యమనీ, అట్టిది సమ సమాజ స్థాపన ద్వారానే సాధ్యమనీ దృఢంగా విశ్వసించి వికలాంగుల ఉజ్వల భవిష్యత్తుకు విశేష కృషి చేశారు. ఈ కార్యక్రమంలో, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేశ్వర్ , గణేష్ కుమార్, హైదర్, చిన్నయ్య , బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కు రైతులు నూతన దరఖాస్తులు తప్పనిసరి చేసుకోవాలి

## - మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్



అంతర్గాం, జూన్, 27 విజన్ ఆంధ్ర : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని గ్రామ రైతులు రైతు భరోసా కు నూతన దరఖాస్తులు గడువు తేదీలోపు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అంతర్గం రైతు సోదరులు తేదీ 15/6/2026 వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు గతంలో పట్టాదారు పాసుపుస్తకం పొంది రైతుభరోసా కు దరఖాస్తు చేసుకోకుండా ఉన్నవారు. గతం లో బ్యాంక్ ఖాతా సమస్య వలన డబ్బులు జమకాని రైతులు,రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. చేసుకోవడానికిరైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, రైతు భరోసా దరఖాస్తు ఫారంతో మీ దగ్గరలోని రైతు వేదికల్లో ఏఈఓ దగ్గర తేదీ 4/7/2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి కే సతీష్ కుమార్ తెలిపారు.

# ఎండోమెంట్ సెల్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలి రత్నం, శ్రీవర్ధన్ రెడ్డి




## - ధార్మిక విభాగం జాయింట్ కన్వీనర్ వెంకట్ రాంరెడ్డికి సన్మానం

చేవెళ్ల, జూన్ 27 (విజన్ ఆంధ్ర): బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన కేశపల్లి వెంకట్ రాంరెడ్డి ధార్మిక రంగంలో పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎండోమెంట్ సెల్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలి అని మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం, భువనగిరి ఇంచార్జ్ శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. వెంకట్ రాంరెడ్డి ఇటీవల రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లో ఆయనను శాలువాతో సత్కరించి, పూలగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ నాయకత్వం ఆయనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధార్మిక రంగంలో విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థకు మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అనంతరం వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల పరిరక్షణ, ధార్మిక విలువల పరిరక్షణతో పాటు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, బీజేపీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కార్యదర్శి కృష్ణ గౌడ్, ఓబీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శర్వలింగం, బీఎస్ఎన్ఎల్ మెంబర్ సామ మాణిక్య రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మున్నూరు శ్రీకాంత్, కుమార్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి గోపాల్పేట వైద్య అధికారి

గోపాల్పేట జూన్27(విజన్ ఆంధ్ర) : ఈ రోజున ఉమ్మడి గోపాల్ పేట్ మండలం నందు 28 జూన్ 2026 పోలియో చుక్కల కార్యక్రమం గురించి గోపాల్ పేట్ నందు డా చాంద్ పాష మండల వైద్యాధికారి అధ్వర్యంలో మండలంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం కల్పించినారు, ఈ సశీదర్భంగా మండల వైద్యధికారి డా చాంద్ పాష మాట్లాడుతు ఉమ్మడి మండలంలో 0–5 సంవత్సరాల పిల్లలు 5243 పిల్లలు ఉన్నారని వీరందరికీ 32 బూత్ మరియు 1 మొబైల్ టీమ్ లతో మొత్తం 132 సిబ్బందితో సూపర్వైజర్ల పర్యవేక్షణ లో 28,29,30 జూన్ 2026 మూడు రోజుల పోలియో చుక్కల కార్యక్రమం నిర్వాహణ జరుగుచున్నది అని మొదటి రోజు పోలియో బూత్ నందు మరియు రెండవ,మూడవ రోజున ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామని,పోలియో రహిత సమాజ నిర్మాణానికి ఉమ్మడి మండల నాయకులు మరియు ప్రజలు సహకరించలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ద గౌడ్ జన్యూన్చీ ప్రమీల,నాగమణి,సుచిత్ర,కౌసల్య,వెంకటమ్మ,మహేశ్వర చారి సూపర్వైజర్లు మరియు మధుబాబు,జ్ఞానేశ్వర్ ఆరోగ్య కార్యకర్తలు మరియు అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ ప్రత్యేక సవరణ అంశంపై ఆటో డ్రైవర్లకు అవగాహన

అంతర్గాం జూన్ 27 విజన్ ఆంధ్ర : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మొరుమూరు గ్రామంలో రామగుండం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూపా– శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గడపగడపకి తిరుగుతూ సర్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం మురుమూరు ఆటో అడ్డా వద్ద ఆటో అన్నలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డిసిసి అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్మాట్లాడుతూ ఆటో అన్నలు అవగాహన కలిగి ఉంటే అనేక మందికి వివరించే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని చిన్నచిన్న కారణాలతో ఓట్లను తొలగించే ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేపట్టిన నేపథ్యంలో, దాన్ని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలకు అవగాహన కల్పించి ఎస్ఐఆర్ లో పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు

- ఎస్ ఐ ఆర్ ను సరిగ్గా వినియోగించుకోండి
- ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్.

ప్రతి పౌరుడి ఓటు ప్రజాస్వామ్యానికి తోడుపాటు

- -మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగ

కలిగే విధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి మన వంతు పాత్రను పోషించే విధంగా చైతన్యవంతమైన ప్రజలందరూ మిగతా అందరికీ వివరించి చెబుతూ ప్రతి ఒక్కపౌరుడు ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు చేపట్టే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు అందగా ఉంటారని,ఏమైనాసందేహాలు ఉన్న ఇబ్బందులు ఉన్న మమ్మల్ని సంప్రదిస్తే తప్పకుండా సహకరిస్తామని తెలియజేశారు.అనంతరం మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ ప్రతి పౌరుడి ఓటు ప్రజాస్వామ్యానికి తోడ్పాటు అని, చిన్నచిన్న కారణాలతో ఎవరు కూడా ఓటు హక్కును కోల్పోవద్దని తప్పకుండా జాగ్రత్తగా సర్ కార్యక్రమంలో పాల్గొని మన విలువైన ఓటును కాపాడుకుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయండి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూపా– శ్రీనివాస్, డిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మగ్గిడి రాకేష్, మాజీ ఉపసర్పంచ్ కనుమల్లా రాకేష్, బాణాల రవి, జూల విజయ్, జూల రవి, లంక మదనయ్య, మరుమూర్ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, డ్రైవర్ లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇస్తాం..

**సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ వచ్చింది**

**12 ఏళ్లలో ఉద్యమకారులు గుర్తింపుకు నోచుకోలేదు**

**- కళాకారుల త్యాగం వెలకట్టలేనిది**

**-తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం..**

నిజామాబాద్ జూన్27:( విజన్ ఆంధ్ర) సబ్బండ వర్గాల పోరాటంతోనే తెలంగాణ వచ్చిందనీ, 12 ఏళ్లలో ఉద్యమకారులు గుర్తింపుకు నోచుకోలేదనీ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ గోపాల్ శర్మ, కన్వీనర్ గైని గంగారం ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు గుర్తింపు కోరుకోవడం ఉద్యమకారుల హక్కు అన్నారు. ఉద్యమంలో పాల్గొ ప్రతి ఒక్కరికి గుర్తింపు పత్రాలు అందజేస్తామన్నారు. 679 జీవో ద్వారా ఈ కమిటీని వేయడం జరిగిందన్నారు. 1956 నుంచి తెలంగాణ వచ్చేవరకు వివిధ దశలుగా ఉద్యమం జరిగిందని, పాల్గొన్న ఉద్యమకారులందరిని గుర్తించి వారి సంక్షేమం కోసం కృషి చేయడమే లక్ష్యమన్నారు.. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎలాంటి సూచనలు చేయాలో కమిటీ పనిచేస్తుందన్నారు. ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి తీరుతామన్నారు. ఈ కమిటీ కాలయాపన కమిటీ కాదని, ఉద్యమకారులకు న్యాయం చేసే వరకు విస్తమించేది లేదన్నారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ..
తెలంగాణ కు ఉన్న చరిత్ర ఎక్కడ లేదనీ అది సాధించుకున్న ఘనత ఉద్యమకారులకు దక్కుతుందన్నారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించడమే లక్ష్యంగా కమిటీ ముందుకు సాగుతుందని చెప్పారు. ఉద్యమ కారుల పోరాటాలు త్యాగాలను గుర్తిస్తామన్నారు. నిజాయితీతో కూడిన ఉద్యమం ఎక్కడ చూడలేదనీ,

అలరించిన కళాకారుల ఆట పాట.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులు ఆలపించిన పాటలు ఆనాటి ఉద్యమాన్నీ గుర్తు చేశాయి. ఆర్టీసీ శ్రీనివాస్, అష్ట గంగాధర్, రేలారే గంగా, రాంపూర్ సాయి, సాయి లవోల, కర్ర రమేష్, మహేందర్, క్రాంతి, సంజీవ్, కోకిల నాగరాజు, సవిత, స్రవంతి, నవీన్, రాజేందర్, చిన్న రాజేందర్, సంతోష్ తెలంగాణ ఉద్యమ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సూరి, తెలంగాణ శంకర్, పులగం మోహన్, హుస్సేన్, ఆదే ప్రవీణ్, చింత మహేష్, శ్రీకాంత్, తోట రాజశేఖర్ తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పంటకు బీమా - రైతుకు భరోసా

**- రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలి**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి**

రాజోలి జూన్ 27 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని మాందొడ్డి గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు శశి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ప్రకృతి మన చేతుల్లో ఉండదు. కానీ ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టానికి ఆర్థిక భరోసా కల్పించే పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్ బివై) రైతుల శ్రమకు రక్షణ కల్పించడం, పంట నష్టాల వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందులను తగ్గించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం అని క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వరదలు, అధిక వర్షాలు, వర్షాభావం, తుఫాన్లు, వడగళ్ల వాన, ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు వంటి కారణాల వల్ల పంట నష్టం సంభవించినప్పుడు అర్హత ఉన్న రైతులకు బీమా నిబంధనల ప్రకారం పరిహారం అందే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకే రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. మీరు సాగు చేస్తున్న పంటలను తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కోసం రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయండని, ఈ పథకం దేశం లో అన్ని రాష్ట్రాల్లో అమలు అవుతుందని తెలిపారు. ఈ పథకం వలన రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టానికి ఆర్థిక రక్షణ, వ్యవసాయంలో స్థిరత్వం, రైతు కుటుంబానికి ఆర్థిక భద్రత, పంట నష్టాల తర్వాత తిరిగి సాగు ప్రారంభించేందుకు తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ భీముడు, ప్రతిప్ స్వామి, రాఘవేంద్ర, రమేష్ బాబు, తిరుపతి, నర్సింహా, బలరాం, జయబాబు, లక్ష్మణ్ గౌడ్, తూముకుంట అంజి, భీమన్న, దస్తగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**బాచుపల్లి పరిధిలో సెక్యూరిటీ సంస్థలతో డీసీపీ సమన్వయ సమావేశం**

**-పోలీస్--ప్రైవేట్ సెక్యూరిటీ మధ్య సమన్వయం పెంచాలని సూచన**

**-నేపథ్య పరిశీలన పూర్తైన సిబ్బందినే విధుల్లో నియమించాలని ఆదేశం**

**-అనుమానాస్పద ఘటనలు వెంటనే డయల్--100కు తెలియజేయాలని సూచన**

**-సీసీటీవీ నిఘా, విజిటర్ మేనేజ్మెంట్పై ప్రత్యేక దృష్టి**

**-సెక్యూరిటీ గార్డులకు నిరంతర శిక్షణ నిర్వహించాలని సూచనలు**

**-కండ్లకోయ సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్లో సమావేశం నిర్వహణ**



బాచుపల్లి, జూన్ 27 (విజన్ ఆంధ్ర): గేటెడ్ కమ్యూనిటీల భద్రతను మరింత పటిష్టం చేయడం, ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలు--స్థానిక పోలీసుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్యూరిటీ సంస్థల ప్రతినిధులు, సెక్యూరిటీ మేనేజర్లు, సూపర్వైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) అధ్యక్షతన శనివారం కండ్లకోయలోని సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్లో జరిగిన ఈ సమావేశంలో భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గేటెడ్ కమ్యూనిటీల్లో విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది నేరాల నివారణలో తొలి రక్షణ కవచంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్--100కు సమాచారం అందించాలని సూచించారు. విధుల్లో నియమించే ప్రతి సెక్యూరిటీ గార్డుకు అర్హతలు, పూర్తి స్థాయి బ్యాక్గ్రౌండ్ వెరిఫికేషన్, పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వారి గుర్తింపు పత్రాలు, ఫోటోలు, చిరునామా, ఉద్యోగ వివరాలను సక్రమంగా నిర్వహించాలని సెక్యూరిటీ సంస్థలకు సూచించారు. ఇటీవలి కొన్ని సంఘటనల నేపథ్యంలో నేపాలీ సెక్యూరిటీ గార్డుల నియామకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వారి గుర్తింపు, చిరునామా ధృవీకరణతో పాటు అవసరమైన అన్ని పత్రాలను పరిశీలించిన అనంతరమే విధుల్లో నియమించాలని ఆదేశించారు. అదేవిధంగా, గేటెడ్ కమ్యూనిటీల్లో సీసీటీవీ నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం, క్రమం తప్పకుండా సెక్యూరిటీ ఆడిట్లు నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంపై సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, విజిటర్ మేనేజ్మెంట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం, భద్రతా రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో కుత్బుల్లాపూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బాలగంగి రెడ్డి, బాచుపల్లి ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సి. సతీష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎన్. సురేష్తో పాటు వివిధ ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థల ప్రతినిధులు, గేటెడ్ కమ్యూనిటీల సెక్యూరిటీ మేనేజర్లు పాల్గొన్నారు.

# రేవల్లి శివారులో సెంట్రింగ్ కార్మికుడి అతి కిరాతక హత్య

## - పండుగ రాత్రి నెత్తుటి దారుణం.. రోడ్డుపైనే నరికి చంపేశారు"

కల్వకుర్తి,27 (విజన్ ఆంధ్ర) : పండుగ సంబరం చూసి ఇంటిదారి పట్టిన ఓ నిరుపేద కార్మికుడిని మృత్యువు మాటు వేసింది. కాపు కాసిన కిరాతకులు పదునైన ఆయుధాలతో ఒంటిపై పలుమార్లు నరకడంతో రక్తపు మడుగులోనే ప్రాణాలు విడిచాడు. ఈ దారుణం నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం రేవల్లి శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. మృతుడు రేవల్లి గ్రామానికి చెందిన కర్రోల్ల యాదయ్య (45). వృత్తిరీత్యా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడిని పోషిస్తున్నాడు. గురువారం రాత్రి 8 గంటల సమయంలో పీర్ల పండుగ ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా గ్రామ శివారులో ఈ దాడి జరిగింది. రోడ్డుపక్కన రక్తపు మడుగులో పడి ఉన్న యాదయ్యను చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కల్వకుర్తి సీఐ బీమ్ కుమార్, ఊర్కొండ ఎస్సై రమాదేవి, క్లూస్ టీం హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దర్యాప్తులో ఏం తేలింది?
హత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు. పాత కక్షలా? ఆర్థిక లావాదేవీలా? లేక గ్రామంలో జరుగుతున్న ప్రచారం ప్రకారం క్షుద్రపూజల కోణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే క్షుద్రపూజల వ్యవహారాన్ని పోలీసులు అధికారికంగా ధృవీకరించలేదు.

కీలకంగా ఘటన జరిగిన ప్రాంతంలో గుర్తుతెలియని కొందరు వ్యక్తులు మద్యం సేవించిన ఆనవాళ్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారెవరు? యాదయ్యతో వారికి సంబంధం ఏంటి? అనే దిశగా గాలింపు ముమ్మరం చేశారు.

గ్రామంలో విషాదం
యాదయ్యను ఇంత కిరాతకంగా చంపడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లల రోదనలు అందరినీ కలచివేస్తున్నాయి. నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశామని పోలీసులు తెలిపారు....



# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**పోలియో చుక్కలు వేయించడం వల్ల ఎలాంటి హాని ఉండదు.**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్. సుధాకర్ లాల్**

పరిగి, జూన్ 27(విజన్ ఆంధ్ర ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్. సుధాకర్ లాల్ కోరారు. దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జూన్ 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన చంటి పాప మొదలు ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలియో చుక్కలు వేయించడం వల్ల ఎలాంటి హాని ఉండదన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గుర్తించిన 3750 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 47 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాదాపు 188 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా వైద్యాధికారి మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టి అన్ని రికార్డులను పరిశీలించారు. పల్స్ పోలియోకు సంబంధించిన వివరాలను మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులను పెంచాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అజ్ఞాపించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా నాయక్, మండల వైద్యాధికారి రజిత, సిహెచ్ వో విజయలక్ష్మి, ఎంపిహెచ్ఈవో ప్రభులింగం, పిహెచ్ఎన్ నీలమ్మ, సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్ పి, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "రైతు మేళా"ను సద్వినియోగం చేసుకోండి

**- సింగరేణిలో రైతు మేళాకు ఏర్పాట్లు పూర్తి**

**- ఉచిత బస్సు,భోజన వసతి కల్పించిన ప్రభుత్వం...**



సింగరేణి,జూన్ 27(విజన్ ఆంధ్ర) చింతకాని మండలంలో జరగనున్న రైతు ఆశీర్వాద సభ,సీఎం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉమ్మడి 'రైతు మేళా'ను సింగరేణి మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. రైతుల సౌకర్యార్థం సింగరేణి మండలం నుంచి ప్రత్యేక ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు సింగరేణి మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని రొట్టెమాకిరేవు రైతు వేదికలో శనివారం వ్యవసాయ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..వ్యవసాయ రంగానికి,దాని అనుబంధ రంగాలకు సంబంధించి సుమారు 150 కి పైగా స్టాళ్లను ఈ మేళాలో ఏర్పాటు చేశారని,ఆధునిక యంత్రాలు,కొత్త విత్తన రకాలను ఇక్కడ ప్రదర్శించనున్నారన్నారు. అంతేకాకుండాపంటల సాగులో వచ్చే సమస్యలు,సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశాన్ని రైతులకు కల్పిస్తున్నారని,మేళాకు వెళ్లే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం టిఫిన్,మధ్యాహ్నం,సాయంత్రం భోజన వసతులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తోందనీ అన్నారు. ఉదయం 5:30 గంటలకు రైతులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు నిర్ణీత సమయానికి చేరుకుని బస్సు ఎక్కాలని అధికారులు సూచించారు. జూన్ 28న గేట్ కారేపల్లి, ఉసిరికాయల పల్లి,మాణిక్యారం గ్రామ పంచాయతీల నుండి,జూన్ 29న భాగ్యనగర్ తండా,సింగరేణి, కోమట్లగూడెం గ్రామ పంచాయతీల నుండి బస్సులు బయలు దేరుతాయన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని సింగరేణి మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ కోరింది. అదనపు సమాచారం కావాల్సిన వారు తమ పరిధిలోని క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ)ని సంప్రదించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్,తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో పద్మ, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

## – డాక్టర్ సారిక



అందోల్ జూన్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో పల్స్ పోలియో కార్యక్రమ విజయవంతానికి కన్వర్జెన్స్ సమావేశం డాక్టర్ సారిక శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ , ఎంపీడీవో , వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ టీచర్లు పాల్గొని విధుల్లో అనుసరించాల్సిన మార్గదర్శకాలపై శిక్షణ పూర్తి చేసుకున్నారు.హాజరైన మండల రెవెన్యూ అధికారి , మండల ప్రజా పరిషత్ అధికారి శిక్షణ పొందిన వారు ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు , మరియు అంగన్వాడీ టీచర్లు. కార్యక్రమ షెడ్యూల్ బూత్ డే: రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశిత కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు .ఇంటింటి సర్వే మిగిలిపోయిన పిల్లలను గుర్తించి చుక్కలు వేయడానికి ఇంటింటి సందర్శన కార్యక్రమం కొనసాగుతుంది. లక్ష్యం: 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి, వారి సాధారణ టీకాల షెడ్యూల్ పూర్తయినప్పటికీ, అదనంగా రెండు పోలియో చుక్కలు వేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.ఏదైనా సందేహాలు లేదా సమీప పోలియో కేంద్రాల వివరాల కోసం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించవచ్చు డాక్టర్ సారిక అన్నారు.

---

# పురుగులు పట్టిన చికెన్ కలకలం..

## పేట్ బషీరాబాద్ కేఎఫ్సీపై వినియోగదారుల ఫిర్యాదు







**- -'బై వన్--గెట్ వన్' ఆఫర్లో కొనుగోలు చేసిన చికెన్లో పురుగులున్నాయని బాధితుల ఆరోపణ**

**-- కుటుంబ సభ్యులు తిన్న తర్వాత విషయం గుర్తించామని నరేష్, సునీల్ వాదన**

**-- పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా కేసు నమోదు కాలేదని ఆరోపణ**

**- -సీసీటీవీ ఫుటేజ్, ఆహార నమూనాలను స్వాధీనం చేసుకుని నిష్పక్షపాత విచారణ చేపట్టాలని విజ్ఞప్తి**

**- -ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలు నిర్ధారించాలని డిమాండ్**

**-- ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని బాధితుల విజ్ఞప్తి**

పేట్ బషీరాబాద్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్లోని కేఎఫ్సీ అవుట్లెట్లో కొనుగోలు చేసిన చికెన్లో పురుగులు ఉన్నాయని ఆరోపిస్తూ ఇద్దరు వినియోగదారులు నరేష్, సునీల్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

బాధితులు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. శుక్రవారం కేఎఫ్సీలో నిర్వహించిన 'బై వన్--గెట్ వన్' ఆఫర్లో భాగంగా చెరో రూ.450 చొప్పున మొత్తం రూ.900 చెల్లించి చికెన్ కొనుగోలు చేశారు. ఇంటికి తీసుకెళ్లిన అనంతరం ప్యాకెట్ తెరిచి చూడగా చికెన్ నుంచి దుర్వాసన వస్తుండటంతో పాటు అందులో పురుగులు కనిపించాయని వారు ఆరోపించారు.

అప్పటికే కుటుంబ సభ్యులు, చిన్నారులు కొంతమేర ఆ చికెన్ తినడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యామని నరేష్ తెలిపారు. వెంటనే ఈ విషయాన్ని కేఎఫ్సీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా తమకు తగిన స్పందన రాలేదని ఆయన ఆరోపించారు.

అనంతరం అదే రాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కేసు నమోదు కాలేదని బాధితులు ఆరోపించారు. ఫిర్యాదు స్వీకరించిన సమయంలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ "మేము ఫోన్ చేసినప్పుడు పురుగులు పట్టిన చికెన్ తీసుకురండి" అని చెప్పి పంపించేశారని నరేష్ పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే ఆహార నమూనాను స్వాధీనం చేసుకుని పరీక్షలకు పంపాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, తాము ఫిర్యాదు చేసిన అనంతరం కేఎఫ్సీ నిర్వాహకులు కూడా తమపై ఎదురుగా ఫిర్యాదు చేసినట్లు పోలీసుల ద్వారా తెలిసిందని బాధితులు తెలిపారు. ఆ ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.

ఘటన జరిగిన సమయంలోని సీసీటీవీ ఫుటేజ్ను స్వాధీనం చేసుకుని, అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిశీలిస్తూ నిష్పక్షపాత విచారణ చేపట్టాలని బాధితులు కోరారు. అలాగే సంబంధిత ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు అవుట్లెట్లో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.

ఉన్నత పోలీసు అధికారులు తమ ఫిర్యాదుపై చట్టప్రకారం చర్యలు తీసుకుని, కేసు నమోదు అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు నిష్పక్షపాత విచారణ నిర్వహించాలని బాధితులు కోరారు.

# చౌటకూర్ మండలంలో తప్పిన పెను ప్రమాదం..

## - పొలంలోకి దూసుకెళ్లిన ప్రైవేట్ స్కూల్ బస్సు




చౌటకూర్ జూన్ 27 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండలంలోని చక్రియాల్ శివారులో శనివారం ఉదయం ఓ పయనీర్ ప్రైవేట్ స్కూల్ బస్సు అదుపు తప్పి రహదారి పక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పింది.సమాచారం ప్రకారం, బస్సులో శివంపేట, వోన్నాపూర్, చక్రియాల్ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు.ఘటనకు బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడేలా పాఠశాల బస్సులను నడపడం సరికాదని, బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు, భద్రతా ప్రమాణాలపై సంబంధిత అధికారులు కఠినంగా తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటన వివరాలను సేకరిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

ఈ ఘటన మరోసారి పాఠశాల బస్సుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తింది. చిన్నారుల ప్రాణాల విషయంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## శివంపేటలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరత్

చౌటకూర్, జూన్ 27 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారుడు చాపల శుక్కులాల్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని శనివారం చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమానికి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ కొత్తగాడి సంధ్యారాణి--మల్లికార్జున గౌడ్, ఉప సర్పంచ్ నత్తి సందీప్ కుమార్, మండల నాయకుడు ఈశ్వర్ గౌడ్, చక్రియాల్ సర్పంచ్ అనసూయ--రాజశేఖర్, గంగోజీపేట సర్పంచ్ సునీత--అశోక్, మాజీ సర్పంచ్ బాలాగౌడ్, లింగంపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పోషణపల్లి సర్పంచ్ బాలరాజ్, కోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సారా సంజయ్ కుమార్, మైపాల్ రెడ్డి, తద్దాంపల్లి సర్పంచ్ కాశినాథ్, ఆలయ కమిటీ చైర్మన్ బానూరు లక్ష్మణ్, చాపల బస్తీ నాయకులు శ్రీకాంత్, శివరాజ్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులు అతిథులకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# సత్య శోధన పూలే నాటక ప్రదర్శనను విజయవంతం చేద్దాం.. అఖిలపక్ష జేఏసి



గద్వాల జూన్ 27(విజన్ ఆంధ్ర) : జ్యోతిరావు పూలే దంపతులు భారత దేశంలో బహుజన వర్గాలకు విద్య అందించాలని కృషి చేసి, వారికి కొన్ని హక్కులను బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించారు. కానీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఆధునిక కాలంలో మాత్రం అగ్రవర్ణ పెట్టుబడిదారుల ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి, విద్య నాణ్యతను కోల్పోయేటట్లు చేశారు. ఈ రోజు ప్రభుత్వ రాయితీలు పొందుతున్న కార్పొరేట్ విద్యా సంస్థల వారికి మాత్రం కోట్లు దండుకొనే వ్యాపారంగా మారింది. అదే బహుజన వర్గాలు ఉన్న లక్షల సంపదను కార్పొరేట్ విద్యా సంస్థలకు వివిధ ఫీజుల రూపంలో చెల్లించినా, వారికి నాణ్యమైన విద్య అందక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక మళ్ళీ రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. దీనికంతటికీ కారణం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం, అందరికీ నాణ్యమైన విద్యను అందించలేని ఆధిపత్య పాలకుల మోసపూరిత విధానాలు .కనుక మళ్ళీ మనం పూలేను గుర్తుచేసుకుని, అందరికీ నాణ్యమైన కనీస నాణ్యత గల విద్య కొరకు పోరాటం చేద్దాము.అందుకే ఎన్నో త్యాగాలు చేసిన పూలే దంపతుల నాటకాన్ని చూద్దాం. వారి ఆశయాలు సంపూర్ణంగా కొనసాగించడానికి నాణ్యమైన విద్య కొరకు పోరాటం చేద్దాం. ప్రభుత్వమే నాణ్యమైన కనీస విద్యను అందించాలని డిమాండ్ చేద్దాం అని పిలుపునిచ్చారు.

జిల్లా కేంద్రంలో బాల భవన్ లో సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే సత్య శోధన పూలే నాటక ప్రదర్శనను విజయవంతం చేద్దామని అఖిలపక్ష జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# చింతకుంటపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

కేశంపేట విజన్ ఆంధ్ర 28 మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో శనివారం చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. షాద్నగర్ పట్టణ ప్రాంతంలో గల విజయ కార్డియాక్ హాస్పిటల్ కు చెందిన చందులాల్ రాథోడ్ ఈ శనివారం ఉదయం గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధులు కంటి సమస్యలు చిన్న పిల్లల ఆరోగ్యం రక్త పోటు వంటి బిపి షుగర్ సమస్యలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా నిర్వహించామని సర్పంచ్ రమేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ కార్డియాక్ హాస్పిటల్ చందూలాల్ రాథోడ్ శివ రెడ్యానాయక్ ఉప సర్పంచ్ సంధ్య వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్ కళమ్మ జంగయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు యువకులు నాయకులు ప్రజలు ఇలాంటి సేవలు మరింత ముందుకు సాగాలని డాక్టర్ను అభినందించారు.

# రాష్ట్రా ఆయుష్ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

**- ప్రభుత్వ అనుమతి, అర్హత లేకున్నా దర్జాగా ఆయుష్ డాక్టర్ అవతారం**

**- రోగులనుంచి గ్యారెంటీ రోగ విముక్తి పేరుతో ఒక రోగి నుంచి ఎటువంటి రసీదు లేకుండా దాదాపు మూడు నుండి ఆరు వేల వరకు వసూలు**

**- కమిషనర్ ఆదేశాలను బేఖాతారు చేసిన కూడా పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు**

అనంతపురం వైద్యం , జూన్ 27 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ అనుమతి ఉండదు కనీసం ఆ వైద్యం కు కావాల్సిన అర్హత లేకున్నప్పటికి కర్ణాటక నుంచి ఆంధ్ర కు వచ్చి రోగులకు లేనిపోని అపోహలు సృష్టించి వారి నుంచి వేలాది రూపాయలు వసూలు చేసుకొని సాయంత్రానికి దుకాణం బంద్ చేసుకొని వెళతారు. ఈ మాయ డాక్టర్ నెలలో ఒకరోజు అనంతపురం జిల్లాలో ఎదో ఒక చోట శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని తన బృందంతో రోగులను డాక్టర్లు గా పరిచయం చేసుకొని కొన్ని పరికరాలద్వారా పరీక్షించి కొన్ని పుడిలాంటి మందులు ఇచ్చి దాదాపు మూడు నుంచి ఆరు వేల రూపాయలు వరకు వసూలు చేస్తారు. ఆ దబ్బుకు ఏమాత్రం రసీదు కూడా ఉండదు. పాపం రోగం నయం అవుతుందని ఆశ తో సుదురా ప్రాంతాల నుంచి రోగులు రావడంతో డాక్టర్ కానీ డాక్టర్ కు బాగానే ఆదాయం సమకూరుతుంది. ఇంకేముంది అధికారులు పట్టించుకోరు, అర్హత లేదు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ. ఈ పెద్ద డాక్టర్ అనంతపురం జిల్లా లోని ఉ రవకొండ లో ప్రతి నెల 28తేదీన ఒక చోట కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయం పై జిల్లా ఆయుష్ అధికారి మాదవిని వివరణ కోరెందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# " రైతు మేళా "ను సద్వినియోగం చేసుకోండి

**- సింగరేణిలో రైతు మేళాకు ఏర్పాట్లు పూర్తి**

**-ఉచిత బస్సు,భోజన వసతి కల్పించిన ప్రభుత్వం...**

సింగరేణి,జూన్ 27(విజన్ ఆంధ్ర) : చింతకాని మండలంలో జరగనున్న రైతు ఆశీర్వాద సభ,సీఎం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉమ్మడి రైతు మేళా'ను సింగరేణి మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. రైతుల సౌకర్యార్థం సింగరేణి మండలం నుంచి ప్రత్యేక ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు సింగరేణి మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని రొట్టెమాకిరేవు రైతు వేదికలో శనివారం వ్యవసాయ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..వ్యవసాయ రంగానికి,దాని అనుబంధ రంగాలకు సంబంధించి సుమారు 150 కి పైగా స్టాళ్లను ఈ మేళాలో ఏర్పాటు చేశారని,ఆధునిక యంత్రాలు,కొత్త విత్తన రకాలను ఇక్కడ ప్రదర్శించనున్నారన్నారు. అంతేకాకుండాపంటల సాగులో వచ్చే సమస్యలు,సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశాన్ని రైతులకు కల్పిస్తున్నారని,మేళాకు వెళ్లే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం టిఫిన్,మధ్యాహ్నం,సాయంత్రం భోజన వసతులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తోందని అన్నారు.ఉదయం 5:30 గంటలకు రైతులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు నిర్ణీత సమయానికి చేరుకుని బస్సు ఎక్కాలని అధికారులు సూచించారు.జూన్ 28న గేట్ కారేపల్లి, ఉసిరికాయల పల్లి,మాణిక్యరం గ్రామ పంచాయతీల నుండి,జూన్ 29న భాగ్యనగర్ తండా,సింగరేణి,కోమట్లగూడెం గ్రామ పంచాయతీల నుండి బస్సులు బయలుదేరుతాయన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని సింగరేణి మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని,రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ కోరింది. అదనపు సమాచారం కావాల్సిన వారు తమ పరిధిలోని క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ)ని సంప్రదించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్,తాసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో పద్మ,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు యువ సాంఘిక్ కార్యక్రమం

చేవెళ్ల, జూన్ 27 (విజన్ ఆంధ్ర): ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న యువ సాంఘిక్ కార్యక్రమాన్ని యువకులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని చేవెళ్ల ఖండ సంఘచాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి కోరారు. చేవెళ్ల ఖండ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఉదయం 7 గంటలకు చేవెళ్ళ లోని వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతలో దేశభక్తి, సామాజిక సామరస్యం, సాంస్కృతిక చైతన్యం, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గణవేష్ (ఆర్ఎస్ఎస్ దుస్తులు) ఉన్న స్వయంసేవకులు వాటిని ధరించి హాజరుకావాలని, గణవేష్ లేనివారు సాధారణ దుస్తుల్లో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి 10 నిమిషాల ముందుగానే హాజరుకావాలని సూచించారు.

## రాజీవ్ కుమార్ కు ఆత్మీయ సన్మానం



మందమర్రి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : త్వరలో పదవి విరమణ చేయనున్న జీఎం విజిలెన్స్ (కార్పొరేట్) పి.రాజీవ్ కుమార్ సింగరేణికి అందించిన సుదీర్ఘ సేవలను గుర్తిస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆత్మీయ సన్మానం చేశారు. శనివారం మందమర్రికి వచ్చిన ఆయనకు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేక సన్మానంతో పాటు బహుమతిని అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఅండ్ఎం బాలాజీ భగవతి ఝా,డిజియం (ఐఈడి) కిరణ్ కుమార్,డివైజియం (ఏఎస్ఓ) మురళి,డిజియం (సర్వే) దేశాయి,డిజియం (సివిల్) షేక్ మదీనా భాషా,ఫారెస్ట్ అధికారి నవీన్, క్వాలిటీ అధికారి ప్రదీప్,డిజియం (పర్సనల్) విజయ్ సందీప్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: ఆర్డీవో

పరకాల (పరకాల విజన్ ఆంధ్ర జూన్ 27) : 28, 2026న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పరకాల రెవెన్యూ డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారుల సన్నాహక సమావేశం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ, జూన్ 28న ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం రెండు రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు సిబ్బంది పోలియో చుక్కలు అందజేస్తారని చెప్పారు. పోలియో చుక్కలు పిల్లలను జీవితాంతం అంగవైకల్యం బారిన పడకుండా కాపాడే సురక్షితమైన, సమర్థవంతమైన రక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆర్డీవో మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా స్వచ్ఛందంగా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

## పోలియో చుక్కలు వేయించడం వల్ల ఎలాంటి హాని ఉండదు.

## జిల్లా వైద్యాధికారి డాక్టర్. సుధాకర్ లాల్

పరిగి, జూన్ 27(విజన్ ఆంధ్ర ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్. సుధాకర్ లాల్ కోరారు. దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జూన్ 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన చంటి పాప మొదలు ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలియో చుక్కలు వేయించడం వల్ల ఎలాంటి హాని ఉండదన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గుర్తించిన 3750 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 47 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాదాపు 188 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా వైద్యాధికారి మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టి అన్ని రికార్డులను పరిశీలించారు. పల్స్ పోలియోకు సంబందించిన వివరాలను మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులను పెంచాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అజ్ఞాపించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా నాయక్, మండల వైద్యాధికారి రజిత, సిహెచ్ వో విజయలక్ష్మి, ఎంపిహెచ్ఈవో ప్రభులింగం, పిహెచ్ఎన్ నీలమ్మ, సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్ పి, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్న పూర్తికాని సైడ్ డ్రైనేజీ పనులు..

### ప్రజల అవస్థలను పట్టించుకోని అధికారులు ..

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న.



మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక కార్గిల్ సెంటర్ నుండి సూర్యా పెట్రోల్ బంక్ వరకు రోడ్డుకు ఇరువైపులా మంజూరైన డ్రైనేజీ పనులు ప్రారంభించి నాలుగు నెలలు గడిచిన ఇంతవరకు సైడ్ డ్రైనేజీలు పూర్తికాక ఇంటి యజమానులు ఇంటి నుండి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం వచ్చినందున వెంటనే కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించక, వాడవలసినంత ఐరన్ , సిమెంటు ,కంకర, ఇసుక వాడటం లేదని, ఇండ్ల ముందు కాలువ తీయ్యగా వచ్చిన మట్టిని వాళ్లే (సదర్ కాంట్రాక్టర్) ట్రాక్టర్ లు పెట్టి కాలువ తీసిన మట్టిని వారే అమ్ముకున్నారు, అది తవ్వే ముందు ఇంటి అభిమానులకు మీ మట్టి మీకు తోలిస్తామని అన్నారు, కానీ ఇప్పుడు తోలడం లేదు, మీరే తోలుకోవాలని దమాయిస్తున్నారు...!

డ్రైనేజీ సైడ్ వాల్స్ ఎత్తు లేకపోవడం వలన రోడ్డుపైన వచ్చే వరద నీటితో పాటుగా, మట్టి డ్రైనేజీలోకి పోయి డ్రైనేజీ పూడి పోయే ప్రమాదం ఉంది, లక్షలా రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టిన ఏమి ఉపయోగం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, డ్రైనేజీ కాల్వపైన కప్పు వేసి, చెత్తచెదారం కాలువలో పడకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు తాటికొండ అనంత చారి, టౌన్ సెక్రటరీ దొంతు సోమన్న, బోడ కృష్ణ, ఊరుకొండ గణేష్, దొంతు వెంకన్న, బూర రవి, గుమ్మడవెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు,

## హుస్నాబాద్ స్తూపం స్థల విషయంలో 20 గుంటల భూమి మంత్రి లబ్ధి పొందారన్నది అవాస్తవం



### - తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయవద్దు, ఆరోపణల్లో బహిరంగ విచారణకు సిద్ధం

### - హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థూపం స్థల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 20 గుంటల భూమిని లబ్ధి పొందారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని,మంత్రి విషయంలో బహిరంగ విచారణకు మేము సిద్ధమని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని స్తూపం స్థల వివాదంలో కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని బదనాం చేయాలని చూస్తున్నారని,అవాస్తవ కథనాలు ప్రచురించటం సరికాదన్నారు.ఆసియా ఖండంలో రెండవ అతిపెద్ద నిర్మాణం హుస్నాబాద్ లో కట్టిన స్తూపం,స్తూపం ధ్వంసం కావడానికి అనేక కారణాలు ఉండవచ్చు స్థానికంగా ఉన్న ప్రజలకు వాస్తవిక అంశాలు తెలుసన్నారు.స్థూపాన్ని అనుకొని ఉన్న స్థలం యజమాని 35 సంవత్సరాల క్రితం ప్రజలకు ఆ స్థలాన్ని దానం చేశారని ఇక్కడి ప్రజలు చెబుతున్న మాటని,స్తూపం స్థలానికి సంబంధించి వాస్తవిక విషయాలు తెలియాలంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దగ్గర అందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయన్నారు.ముఖ్యంగా ఆ స్థలం సీలింగ్ పట్టా ల్యాండ్ అని కావాలనే పట్టా ల్యాండ్ గా మార్చుకున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినబడుతున్నాయన్నారు. ప్రజలకు సంబంధించిన స్తూపం స్థలంలో అక్రమంగా ఇల్లు కడుతున్నారని ఫిర్యాదులు రావడంతో ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కట్టినందుకు మున్సిపల్ కమిషనర్ రెండుసార్లు నోటీసులు ఇచ్చి పని జరగకుండా ఆపడం జరిగిందన్నారు.స్తూపం స్థల వివాదంలో సమస్యలు ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాప్రతినిధిగా ఉన్న పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురావాలి తప్ప తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇకనైనా సామాన్య కుటుంబం నుంచి మంత్రి వరకు కష్టపడి ఎదిగిన నాయకుడి గురించి తప్పుగా మాట్లాడేటప్పుడు, అసత్య ప్రచారాలు చేసేటప్పుడు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.

# జాలిగామ గ్రామంలో చురుగ్గా సాగుతున్న ఓటరు నమోదు / సర్వే ప్రక్రియ

## - సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం, 27 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఓటరు నమోదు/జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే) ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా, సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్, స్థానిక బూత్ స్థాయి అధికారి తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, అలాగే ఓటరు కార్డుల్లో తప్పులు ఉంటే సవరించుకోవాలని వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకూడదనే ఉద్దేశంతో బూత్ స్థాయి అధికారిలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామని, గ్రామస్తులు ఈ ప్రక్రియకు సహకరించి, తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఎల్ఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకోసం ఎంపిక పోటీలు

ఉట్నూర్, జూన్ 27, (విజన్ ఆంధ్ర) : గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ఉట్నూర్, జాతర్లలలో ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకోసం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు ప్రేమ కళారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జులై 1న ఉదయం 10 నుంచి ఉట్నూర్ లోని కె.బి. కాంప్లెక్స్ మైదానంలో పోటీలు జరుగుతాయన్నారు. జులై 2 న ఉదయం 10 నుంచి జాతర్లలోని క్రీడా పాఠశాల మైదానంలో పోటీలుంటాయని చెప్పారు. 5వ తరగతిలో 28 సీట్లు, 6వ తరగతిలో 16 సీట్లు, 7 వ తరగతిలో 07 సీట్లు, 8వ తరగతిలో 5 సీట్లు చొప్పున ఖాళీలున్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు బొనాఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సహా రిపోర్టు చేయగలరని కోరారు. ఏటీడిఓలు తగు ఏర్పాట్లు చేయగలరని అదేశించారు.

# రైతులు పప్పు ధాన్యాల సాగును పెంచాలి..

## ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి..



మరిపెడ (చిన్న గూడూరు) విజన్ ఆంధ్ర : రైతులు పప్పు ధాన్యాల సాగును అధికంగా పెంచాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు, మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి రైతు వేదికలో విత్తనమేళా ను సందర్శించిన ఆత్మ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి రైతులకు పెసర,కంది, మినుములు,వరి విత్తనాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. పప్పు ధాన్యాల సాగు ఆందోళన స్థాయిలో తగ్గిన క్రమం లో రైతంగం పప్పు ధాన్యల సాగు చేసి స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు,
పంట మార్పిడి విధానాన్ని పాటించి,నానో యూరియా, డి ఏ పి ల వాడకాన్ని పెంచాలని కోరారు, ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి సన్నాలు మాత్రమే వేయాలని అన్నారు,
యూరియా యాప్ తీసుకురావడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు,
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అజ్మీర భాస్కర్,ఏఈఓ శిరీష, రైతులు పాల్గొన్నారు

# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

## చివరి తేదీ జులై 4 - మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్



పరిగి, జూన్ 27(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం 2026 వానాకాలం సీజనుకు సంబంధించి దోమ మండలంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 15.06.2026 తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు. గతంలో లబ్ది పొందిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం యథావిధిగా సాయం అందుతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు రైతు ఆధార్ కార్డు, జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం మొదటి, చివరి పేజీల జిరాక్స్, బ్యాంకు ఖాతా పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్, పూర్తిగా నింపిన దరఖాస్తు జతచేసి 04.07.2026 తేదీలోగా సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అంద జేయాలని సూచించారు. పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హతలు, ఇతర సందేహాల నివృత్తి కోసం రైతులు తమ గ్రామ ఏఈఓను లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని సూచించారు.

# వీరపూర్ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

కాటారం డివిజన్ ప్రతినిధి, జూన్ 27 (విజన్ ఆంధ్ర) : కాటారం మండలంలోని వీరపూర్ గ్రామంలో శనివారం బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితులచే మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపించారు. గ్రామ పెద్దల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని, ప్రతిష్టాపన, హోమం, బొడ్రాయి, ఊరేగింపు, అభిషేకం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగలి హారతితో ఊరేగింపుగా వెళ్లి గ్రామంలో ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి దేవత మూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో సాంప్రదాయాలు, సాంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను, పరిరక్షించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో సానిటేషన్ సిబ్బందిని పెంచాలి

## - కొయ్యడ శ్రీనివాస్ 19 వార్డ్ కౌన్సిలర్

పరకాల (విజన్ ఆంధ్ర జూన్ 27) : ఈరోజు పరకాల పట్టణ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు శ్రీ కలెక్టర్ మున్సిపల్ చైర్మన్
పావు శెట్టి సునీల్ కుమార్ కమిషనర్ పవన్ ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో 19. వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ ఈ సమావేశంలో మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వివిధ ప్రధాన కూడలిల వద్ద సమస్యలపై వారు సమావేశంలో మాట్లాడినటువంటి అంశాలు పరకాల అంబేద్కర్ సెంటర్ భూపాలపల్లి రోడ్డున ఉన్నటువంటి డివైడర్ యూటర్న్ దగ్గర ప్రమాదకరంగా ఉంది మరియు బస్టాండ్ సెంటర్ వద్ద సర్కిల్లో హుజురాబాద్ రోడ్డు వైపు ఉన్నటువంటి డివైడర్ ఇరుగుగా ఉన్నది ప్రమాదాలకు కారణంగా ఇవి ఉన్నవి వీటి వలన నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నందున వీటిని తొలగించి సరిచేసి పరకాల ప్రజలకు మరియు వాహనదారులకు ప్రమాదాల బారిన పడకుండా మరమ్మత్తులు చేయించాలని మరియు పశువులను కూడా రోడ్లపై విచ్చలవిడిగా విడిచిపెడుతున్నందున పాదాచారులు మరియు ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని సందర్భాలలో ప్రమాదాలు కూడా



గురవుతున్నందున సదరు పశువుల యాజమాన్యాలను పిలిపించి అట్టి పశువును వారి సంరక్షణలో భాగంగా ఉంచుకోవాలని తెలియపరచి హెచ్చరికలు జారీ చేయవలసిందిగా అలాగే పరకాల పట్టణంలోని సుందరీకరణలో భాగంగా అన్ని డివైడర్లలో చెట్లను ఏర్పాటు చేయాలి మరియు పట్టణంలోని అమరవీరుల జ్ఞాపక ఉన్నటువంటి అమరధామాన్ని ప్రత్యేక గార్డెన్ సుందరీ కరణ చేయాలి అలాగే అట్టి ప్రదేశంలో పంచాయతీలకు అడ్డగా నిలుస్తుంది కాబట్టి పంచాయతీలు జరగకుండా చర్యలు తీసుకోవాలి అమరధామం ప్రత్యేక పర్యాటక కేంద్రంగా ఉన్నటువంటి దానిని సుందరీకరణ చేయాలని పరకాల పట్టణంలో ప్రత్యేకంగా మూడు ఎస్సీ కాలనీలు మరియు ఇతర కాలనీలలో ప్రధానంగా ఇంటి నెంబర్ల సమస్య ఉంది ఇప్పటివరకు చాలామంది అప్లికేషన్ పెట్టుకున్న ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదు పరకాల పట్టణంలో మున్సిపాలిటీ జనాభా సంఖ్య పెరిగినందున శానిటేషన్ అనుకున్న స్థాయిలో జరగడం లేదు ప్రస్తుత సిబ్బందితో పని చేయలేక పోతున్నందున కొన్ని కాలనీలలో శానిటేషన్ చాలా ఇబ్బందిగా ఉంది కావున శానిటేషన్ సిబ్బందిని పెంచి శానిటేషన్ పనులు సజావుగా సాగడానికి తోడ్పడాలని పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయాలని పరకాల పట్టణ 19 వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ ఎమ్మెల్యే కి మరియు కలెక్టర్ కి రాతపూర్వకంగా వారిని కోరడం జరిగింది
అదేవిధంగా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాల పట్టణం చాలా ఇబ్బందులకు గురైనప్పటికీ గౌరవ ప్రియతమ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలిచిన తర్వాత ఇచ్చిన మాట కట్టుబడింది పట్టణంలో ఉన్నటువంటి డ్రైనేజీ సిస్టర్ ని మరియు సిసి రోడ్లను ప్రత్యేక చొరవ చూపెట్టి ఒక ప్రైవేటు వ్యవస్థతో సర్వే చేయించి ఈరోజు పరకాల పట్టణం వర్షాలు కొడితే ముప్పు ప్రాంతాలు ముప్పు నుండి కాపాడినటువంటి మహా గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అదేవిధంగా పరకాల పట్టణానికి అభివృద్ధి పనులు నడిపేయడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం డిగ్రీ కాలేజీ నిర్మాణం వంద పడకల హాస్పిటల్ నిర్మాణం ఇలా చూసుకుంటూ పోతే పరకాల పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నారని కౌన్సిలర్ శ్రీనివాస్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు



## మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి

కల్లూరు, జూన్ 27(విజన్ ఆంధ్ర ): మండలంలో గల 42 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో ఇచ్చిన నోటుబుక్స్ ను పాఠశాలలో ఉన్న ఒక్కో విద్యార్థికి 5 నోటుబుక్స్ చొప్పున అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించటం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 42 వ పాఠశాల అయిన మున్సిపాలిటీ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ సొంత వార్డు లో హనుమాతండా ప్రభుత్వ పాఠశాలలో శనివారం నోటుబుక్స్ ను మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథి గా పాల్గొని విద్యార్థులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు,మ్రాల వెంకటేశ్వరావు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సోనాల లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయండి

### - ఇన్చార్జి మంత్రి కి వినతి

బోథ్, జూన్ 27. (విజన్ ఆంధ్ర) సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనాల నూతన మండలం ఏర్పడడం జరిగిందని, పూర్తిగా గిరిజన, ఆదివాసి గ్రామాలు ఉన్నాయని, ప్రైవేట్ విద్య భారమవడంతో విద్య దూరమవుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో ఒకే ఒక జిల్లా పరిషత్ పాఠశాల ఉండడం వల్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ , బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న జుంగల భోజన్న, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, భీంరావు పాటిల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బోధనాభ్యాసన సామాగ్రి అందజేత

కుల్చరం, జూన్, 27(విజన్ ఆంధ్ర): పాఠశాల విద్యార్థులకు బోధనాభ్యాసన సామాగ్రిని అందించినట్లు చెరువు ముందలి తండా సర్పంచి రవీందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ లిఖిత ఈ సామాగ్రిని అందించారన్నారు. ఈ అభ్యసన సామాగ్రి పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అవసరం అన్నారు. సామాగ్రి అందించిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ లిఖితకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీక్, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లిలో విస్తృతంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ:

కూకట్పల్లిలో విస్తృతంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ: ఓటరు నమోదు దు కార్యక్రమాన్ని పరిశీలించిన బండి రమేష్, మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా జూన్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్పల్లి నియోజకవర్గం లో సర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విస్తృతంగా కొనసాగుతోంది. శనివారం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, సర్కిల్ ఉప కమిషనర్ ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు. బాలాజీ నగర్ లో బిఎల్వోలు బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్ కు అందజేశారు. ఒక్కో ఓటర్ పేరుతో ప్రింట్ అయిన రెండు పత్రాలలో ఓటర్ వివరాలను నమోదు చేసిన అధికారులు ఓ పత్రాన్ని ఓటర్ కు ఇవ్వగా మరో పత్రాన్ని తీసుకువచ్చి ఆ వివరాలను కంప్యూటర్లో అప్లోడ్ చేయనున్నారు. ఇక్కడ జరుగుతున్న ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును డిసి స్వయంగా పరిశీలించారు. పార్టీపరంగా సర్ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్, పార్టీ నేతలకు సలహాలు సూచనలు చేశారు. నియోజవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి వారి ఓట్లను తొలగించాలని ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని అధికారులకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలు పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని నిర్లక్ష్యంగా వ్య వరించే నాయకులపై పార్టీపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ సందర్భంగా డిసి ఆంజనేయులు మాట్లాడుతూ, ఓటర్ నమోదు వివరాలు అత్యంత ఖచ్చితత్వంతో కూడి ఉంటాయని



ఎవరి ఓటయినా లేకపోయినా కొత్తగా ఓటరు గా నమోదు కావాలన్నా అధికారులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ 219 పి ఎల్ ఓ,

మౌనిక దీూాబి ల్ ఏ, శ్రీకాంత్ ముదిరాజ్

బూత్ -220 బి ఎల్ ఓ- లక్ష్మీ బి ఎల్ ఏ- ఎండీ.జంగీర్ బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ కాలనీ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,,బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు,డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజపుత్, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి , సునీల్ కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి ,రంగమోహన్,సుధా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. డానియల్ విలేకరి నారాయణఖేడ్

**- ప్రజల అభిప్రాయంతోనే రోడ్డు విస్తరణ చేపట్టాలి: ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ ...**

నారాయణఖేడ్ జూన్ 27 (విజన్ ఆంధ్ర):నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతిపాదిత రెండు వైపులా 50 అడుగుల రోడ్డు విస్తరణను ప్రజల అభిప్రాయం మేరకే చేపట్టాలని ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయే ప్రజలు పరిష్కారం కోసం ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశ్రయిస్తే, సమస్యను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టివేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏళ్ల తరబడి బైపాస్ రోడ్డును నిర్లక్ష్యం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రెండు వైపులా 50 అడుగుల రోడ్డు విస్తరణ పేరుతో ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డును అభివృద్ధి చేస్తే నారాయణఖేడ్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, అలాగే నిజాంపేట్-- నారాయణఖేడ్--బీదర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–161బీ) పూర్తయిన తర్వాత పట్టణంలో ట్రాఫిక్ సమస్య దాదాపు ఉండదని ఆయన పేర్కొన్నారు.

ఈ అంశాన్ని త్వరలోనే ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్తామని మొహీద్ పటేల్ తెలిపారు.

## దుండిగల్‌లో వేగంగా SIR-2026 ప్రత్యేక ఓటరు సర్వే

**-ఇంటింటికీ చేరుతున్న బీఎల్‌వోల ఎన్యూమరేషన్ బృందాలు**

**-జూలై 24 వరకు ఓటరు వివరాల సేకరణ**

**-అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**-ఫారాలు పూర్తి చేసి అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి**

దుండిగల్, జూన్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమం దుండిగల్ సర్కిల్ పరిధిలో వేగంగా కొనసాగుతోంది. ఓటరు జాబితా సమగ్ర సవరణలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్యూమరేషన్ ప్రక్రియను దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. ఓటర్ల వ్యక్తిగత వివరాలు, చిరునామా మార్పులు, ఇతర సవరణలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జూన్ 25న ప్రారంభమైన ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ గడువులోగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ఓటర్లు బీఎల్‌వోలు అందజేసే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అధికారులు తిరిగి వచ్చినప్పుడు అందజేయాలని కోరారు. నమోదు కోసం ఒక ప్రతిని అధికారులు స్వీకరిస్తారని, మరో ప్రతిని అక్నాలెడ్జ్‌మెంట్‌గా తమ వద్ద భద్రపరచుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారిని సంప్రదించాలని, అలాగే ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవచ్చని తెలిపారు.

# కిసాన్ మేళాకు రైతులు భారీగా తరలిరావాలి

**రెండు రోజుల పాటు 16 ప్రత్యేక బస్సులు.. రైతులకు అన్ని ఏర్పాట్లు...**

**- ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించే అరుదైన అవకాశం...**

**- కిసాన్ మేళా, రైతు భరోసా సభలను విజయవంతం చేయండి: ఏఓ సోములపల్లి మానస....**

చింతకాని, జూన్ 27 (విజన్ ఆంధ్ర): చింతకాని మండల రైతులు మత్కేపల్లి క్రాస్‌రోడ్‌లో శనివారం, ఆదివారం నిర్వహించనున్న కిసాన్ మేళాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి సోములపల్లి మానస పిలుపునిచ్చారు. రైతుల సౌకర్యార్థం మండలంలోని వివిధ గ్రామాల నుంచి రెండు రోజుల పాటు మొత్తం 16 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బయలుదేరనున్నాయని పేర్కొన్నారు. కిసాన్ మేళాలో సుమారు 160 స్టాల్స్ ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల యాజమాన్య విధానాలు, విలువ ఆధారిత వ్యవసాయంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యక్ష ముఖాముఖి సమావేశాలు నిర్వహించి రైతుల సందేహాలకు సమాధానాలు అందించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 30న నిర్వహించనున్న రైతు భరోసా నిధుల జమ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరుకానున్నారని తెలిపారు. ఆ కార్యక్రమానికి ప్రతి గ్రామపంచాయతీ నుంచి రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాబట్టి మండలంలోని రైతులందరూ కిసాన్ మేళా, రైతు భరోసా సభల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి సోములపల్లి మానస విజ్ఞప్తి చేశారు....




# మార్వాడీల జీరో దందాల వ్యాపారం

**-గుట్కా, ప్లాస్టిక్, ఎలక్ట్రికల్, మొబైల్స్, గోల్డ్, స్టీల్, అక్రమ వ్యాపారం.**

**-తొర్రూర్ మార్కెట్ ను శాశిస్తున్న మార్వాడి లు.**

**- అధికారులు తనిఖీలు నిర్వహించాలని ప్రజల డిమాండ్.**

తొర్రూరు, జూన్ 27 (విజన్ ఆంధ్ర): తొర్రూరు పట్టణ మార్కెట్‌లో కొందరు ఉత్తర భారత వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు,నిర్వహిస్తున్నారనే ఆరోపణలు,వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా జనరల్ స్టోర్లు, మొబైల్ షాపులు, స్వీట్స్ దుకాణాలు, వస్త్ర దుకాణాలు, స్టీల్, ఎలక్ట్రికల్, బంగారు నగల దుకాణాలు, ప్లైవుడ్ తదితర వ్యాపార సంస్థల్లో వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా విక్రయాలుజరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీంతో ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో రావాల్సిన ఆదాయానికి గండిపడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జీఎస్టీ, మున్సిపల్, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.అలాగే ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల విక్రయం కూడా కొందరు వ్యాపార సంస్థల్లో కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించి, తొర్రూరును ప్లాస్టిక్రహితమున్సిపాలిటీగాతీర్చిదిద్దేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.వ్యాపార లావాదేవీల్లో పారదర్శకత పాటిస్తూ ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లులు జారీ చేయించేలా సంబంధిత శాఖలు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ టేకులపల్లిలో అక్రమంగా ప్రైవేట్ మాంటిస్సోరి పాఠశాల నిర్వహణ

**పూర్తి ప్రభుత్వ అనుమతులు లేని విద్యాసంస్థపై తక్షణ చర్యలు తీసుకోవాలి -- సేవాలాల్ సేన**

టేకులపల్లి జూన్ 27(విజన్ ఆంధ్ర) : ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న చట్టాలు, విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ మాంటిస్సోరి పాఠశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన టేకులపల్లి మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, సంబంధిత పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి మినహా ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన చట్టబద్ధ అనుమతులు లేవని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న నిబంధనలను పక్కనబెట్టి గిరిజనేతర యాజమాన్యం పాఠశాల నిర్వహించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలకు అత్యంత సమీపంలో ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని, విద్యార్థులకు కనీస ఆటస్థలం కూడా లేకుండా పాఠశాల నిర్వహించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పాఠశాలకు ఫైర్ డిపార్ట్‌మెంట్ ఎన్‌ఓసీ, ఆర్‌డీబీ ఫిట్‌నెస్ సర్టిఫికేట్, గ్రామపంచాయతీ అనుమతి, వైద్య ఆరోగ్య శాఖ సానిటేషన్ సర్టిఫికేట్ వంటి కీలక అనుమతులు లేవని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో అమల్లో ఉన్న చట్టాలను పట్టించుకోకుండా విద్యాసంస్థ నిర్వహించడం గిరిజన



హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొంటూ, జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి అన్ని అనుమతులు, మౌలిక సదుపాయాలు, చట్టబద్ధతను పరిశీలించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే వెంటనే పాఠశాలను సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గిరిజన సంఘాలు, తల్లిదండ్రులతో కలిసి దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం సేవాలాల్ సేన టేకులపల్లి మండల కమిటీ సభ్యులు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి వినతిపత్రం అందజేయడానికి కార్యాలయానికి వెళ్లగా, వారు అందుబాటులో లేకపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న ఎంఆర్‌సీ ఇన్‌చార్జ్ భాస్కర్ నాయక్కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్ నాయక్,అనిల్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్‌లో రోడ్ల అభివృద్ధికి రూ.16 కోట్లు

## ప్రత్యేక నిధులతో ఐదు గ్రామాల రూపురేఖలు మారనున్నాయి

చౌటకూర్, జూన్ 27 విజన్ ఆంధ్ర :- చౌటకూర్ మండలంలోని ఐదు గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.16 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. శివంపేట, వెండికోలు, వెంకటకిష్టాపూర్, లింగంపల్లి, కోర్పోలు గ్రామాల మీదుగా ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఈ గ్రామాలను ఇప్పటికే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏ ద్వారా రూ.16 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది.మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గంలోని ఈ ఐదు గ్రామాల మీదుగానే ఆర్ఆర్ఆర్ నిర్మాణం చేపడుతుండటంతో, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ నిధులతో గ్రామాల్లో బీటీ రహదారులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వెంకటకిష్టాపూర్ నుంచి లింగంపల్లి వరకు సుమారు 30 కిలోమీటర్ల రహదారిని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. అలాగే సుల్తాన్‌పూర్ జాతీయ రహదారి-161 నుంచి కోర్పోలు వరకు 3 కిలోమీటర్ల రహదారిని రూ.4 కోట్లతో బీటీ రోడ్డుగా మార్చనున్నారు.శివంపేట గ్రామంలో రూ.1 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టనుండగా, జాతీయ రహదారి-161 నుంచి వెండికోలు వరకు 5 కిలోమీటర్ల రహదారిని రూ.6.50 కోట్లతో పునర్నిర్మించనున్నారు.ఈ పనులు పూర్తయితే ఆయా గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామాల మౌలిక వసతులు గణనీయంగా అభివృద్ధి చెందనున్నాయి.